## ఆరెకటికల మద్దతు టిఆర్ఎస్‌కే



మంత్రిని కలసిన నాయకులు

**మాడ్గుల, అక్టోబర్13, ప్రభాతవార్త:-** మునుగోడు నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికలలో టీఆర్ఎస్ పార్టీకే ఆరెకటిక మద్దతు ఉటుందని ఆ సంఘం నాయకులు చిత్తపూరం అనిల్‌జీ అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్‌రావుతో సమావేశం నిర్వహించిన రాష్ట్ర నాయకులు తమ డిమాండ్‌లను మంత్రితో చర్చించారు. ఆరెకటిక కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పటు చేసి 5వందల కోట్లు నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. మంత్రి సానుకులంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం నేతలు పాల్గొన్నారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలించిన అధికారులు



కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు, సర్పంచ్

**శంకర్‌పల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** మీర్జగూడ గ్రామపంచాయతీ అనుబంధ కాలనీ ఇంద్రారెడ్డినగర్‌లోని మెయిన్ రోడ్డుకు ప్రభుత్వ భూమిని, 20గజాలు, 30గజాలు కబ్జాలు చేసిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ రవీందర్ గౌడ్, శంకర్‌పల్లి ఆర్ఐ బృందంతో అక్కడికి వెళ్లి కబ్జాదారులకు బుద్ధి చెప్పి మరల ఇటువంటి పనులకు పాల్పడకుండా చెప్పి, కబ్జా భూమిని మండల ఆర్ఐ సమాక్షంలోనే గృహ నిర్మాణ పనులను ఆపి వేసినారు. గ్రామంలో ఎటువంటి భూఅక్రమణలు జరుగకుండా చూసుకుంటానని సర్పంచ్ మండల అధికారులకు హామీ ఇచ్చారు.

## కొత్తూర్‌లో భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం



వర్షపునీటిని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

**కొత్తూర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలిక పరిధిలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది. పట్టణంలోని కొత్తూర్, తిమ్మాపూర్ ప్రాంతంలోని పలు లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి వర్షపు నీరు ప్రవేశించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దీంతో గురువారం ఉదయం పురపాలిక చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్, వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్‌తో కలిసి వర్షపు ప్రభావానికి ఎక్కువగా లోనైన గణపతికాలనీ, భరత్‌నగర్ కాలనీ, తిమ్మాపూర్ రైల్వే స్టేషన్, తిమ్మాపూర్ చౌరస్తా ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన వరద నీరు చేరిన కాలనీలోని ఇండ్లలో గల ప్రజలతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. భారీ వర్షం పడడంతోనే ఈ సమస్య వచ్చిందని, వరద సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. భారీ వర్షం పడడంతోనే ఈ సమస్య వచ్చిందని, వరద సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. నేషనల్ హైవే కింద ఉన్న అండర్ పాస్ వల్ల చాలా రోజుల నుంచి వరద సమస్య ఉత్పన్నమవుతుందన్నారు. సమస్య పరిష్కారం కోసం నేషనల్ హైవే అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన తాత్కాలిక పరిష్కారాన్ని చూపిస్తున్నారన్నారు. అండర్ పాస్ సమస్యను సాధ్యమైనంత త్వరగా శాశ్వతంగా పరిష్కరించేందుకు తమ శాయశక్తుల కృషి చేస్తామన్నారు.

# రోడ్డు దాటాలంటే గగనమే

**-విద్యార్థులకు వాహన గండం**
**-పూడూరు మాడల్ స్కూల్ విద్యార్థులకు భద్రత కరువే**
**-వాహనాల వేగం నియంత్రించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్న విద్యార్థులు**
**-మాడల్ స్కూల్ పరిసరాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని విద్యార్థుల వేడుకోలు**
**-పట్టించుకోని అధికారులు**



పూడూరు టీఎస్ మాడల్ స్కూల్



రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి సమీర్

విద్యార్థి సమీర్‌ను ఢీకొట్టిన బొలేరో వాహనం

**వికారాబాద్/పూడూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** నాణ్యమైన విద్యను అందించడంలో టీఎస్ మాడల్ స్కూల్స్ పెట్టింది పేరు. వికారాబాద్ జిల్లాలోనే పూడూరు మండలం ఎన్కెపల్లి టీఎస్ మాడల్ స్కూల్ నాణ్యమైన విద్యను అందించడంలో ముందు వరుసలో ఉంటుంది. దీంతో ఈ మాడల్ స్కూల్లో సీటు వచ్చిందంటే చాలు.. తల్లిదండ్రులు వెంటనే వారి పిల్లలను మాడల్ స్కూల్లో చేర్పించి తెగ సంబర పడతారు. కానీ.. అసలు సమస్య ఆ రోజు నుంచే మొదలవుతుంది. పాఠశాలకు వెళ్ళిన విద్యార్థి క్షేమంగా ఇంటికి తిరిగి వస్తారా..లేదా అనే భయాందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతినిత్యం ఆందోళనతో ఇంటి వద్ద ఎదురు చూస్తారు. కారణం ఏమిటంటే..పూడూరు మండలం టీఎస్ మాడల్ స్కూల్ హైదరాబాద్-తాండూరు ప్రధాన రోడ్డు పక్కనే ఉండటంతో విద్యార్థుల రాకపోకల సమయంలో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. విద్యార్థులు రోడ్డు దాటాలంటేనే దిన దిన గండంగా మారింది. స్కూల్ జోన్ అయినప్పటికీ వాహనాల వేగాన్ని నియంత్రించే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఈ మాడల్ స్కూల్‌కు వికారాబాద్, ధారూరు, పూడూరు, పరిగి మండలాల నుంచి విద్యార్థులు ప్రతి నిత్యం వస్తుంటారు. ఆర్టీసీ బస్సుల్లో, ప్రైవేటు వాహనాల్లో విద్యార్థులు పాఠశాలకు రావడం జరుగుతుంది. పాఠశాల వద్ద బస్సులు దిగి, ఎక్కే సమయంలోనే ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. పిల్లలను స్కూలుకు పంపించాలంటేనే ఎంతో ఆందోళన చెందాల్సి వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థి సమీర్..**

వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్రెపల్లికి చెందిన షేక్.సమీర్ మేనమామ వద్ద ఉంటూ, పూడూరు మాడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ప్రతి రోజు మాదిరిగానే గురువారం సైతం ఆర్టీసీ బస్సులో స్కూలుకు వెళ్ళాడు. స్కూల్ ముందు బస్సు దింపగానే రోడ్డు దాటే ప్రయత్నం చేస్తుండగా..వికారాబాద్ కు చెందిన మోటారు డ్రైవింగ్ స్కూల్ వాహనం వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో రోడ్డు పక్కనే ఉన్న గుంతలో సమీర్ పడిపోయాడు. ఎదురుగా వస్తున్న టీఎస్34 టీప 0498 బొలోరో వాహనం అతి వేగంగా వస్తూ ఈ ప్రమాదం తప్పించబోయి విద్యార్థి సమీర్ పడిఉన్న గుంతపై పడింది. దీంతో సమీర్ కాలు విరిగింది. ఈ ప్రమాదాన్ని గమనించిన పాఠశాల ఉపన్యాసకులు, విద్యార్థులు ఒక్కసారిగా సంఘటన స్థలానికి చేరుకుని సమీర్‌పై పడిన బొలోరో వాహనాన్ని తొలగించి 108 వాహనంలో వికారాబాద్‌లోని మహావీర్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స చేసి నగరంలోని ఆసుపత్రికి రిఫర్ చేశారు. దీంతో నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో విద్యార్థి సమీర్ చికిత్స పొందుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థి సమీర్ కాలు పూర్తిగా విరిగిందని, వెంటనే ఆపరేషన్ చేయాల్సి ఉందని వైద్యులు తెలిపారని ప్రిన్సిపల్ శ్రీదేవి పేర్కొన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు నిరుపేదలు కావడంతో దాతల సహాయాన్ని ఆర్థిస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

**-స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి..**

స్కూల్ జోన్లలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని నిబంధనలు ఉండటంతో పాఠశాల ప్రిన్సిపల్ పాఠశాల ముందు రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని పలు మార్లు ఆర్‌అండ్‌బి అధికారులకు వినతిపత్రం అందజేశారు. సంబంధిత అధికారులు వాటిని బుట్టదాఖలు చేశారు తప్ప..విద్యార్థుల భద్రత కోసం ఆలోచించలేరని ప్రిన్సిపల్ శ్రీదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం పోలీసు శాఖ వారైన వాహనాల వేగాన్ని నియంత్రించే దిశగా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. పాఠశాల ఉపన్యాసకులు సాయంత్రం వేళ విద్యార్థుల కంటే ముందుగానే పాఠశాల నుంచి వారి ఇళ్లకు వెళ్ళిపోతున్నారని, దీంతో విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాల ఉపన్యాసకులు సైతం ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులు రోడ్డు దాటేందుకు చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పంధించి పాఠశాల ముందు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు స్కూల్ జోన్..గో స్లో అనే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీస్ సిబ్బందికి రివార్డు



పోలీస్ సిబ్బందికి రివార్డు అందజేస్తున్న సీపీ

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** సైబరాబాద్ పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీస్ సిబ్బందికి సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర రివార్డులు అందజేశారు. సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ఎస్‌వోటి శంషాబాద్, సీసీఎస్ శంషాబాద్, మియాపూర్, మేడ్చల్ పోలీస్‌స్టేషన్లకు చెందిన పోలీసు సిబ్బంది ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు గురువారం సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర ఐపీఎస్ అభినందించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎస్‌వోటి శంషాబాద్, సీసీఎస్ శంషాబాద్ పరిధిలో జరిగినటువంటి చైన్ స్నాచింగ్ కేసులను చేధించినందుకు ఎస్‌వోటి శంషాబాద్ సిబ్బంది ఇన్స్పెక్టర్ వెంకట్‌రెడ్డి, ఎస్సై రవి, 13మంది కానిస్టేబుల్‌లను, ఎస్‌వోటి శంషాబాద్ సిబ్బంది ఏడీసీసీ నరసింహారెడ్డి, ఏసీపీ శశాంక్‌రెడ్డి, ఇన్స్పెక్టర్ నరసింహా, ఎస్సై మాధవరెడ్డి, 6మంది కానిస్టేబుల్‌లకు రివార్డు అందజేశారు. మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మయూర్‌నగర్ పరిధిలో జరిగినటువంటి స్నాచింగ్‌లను కేసును చేధించిన అందుకుగాను మియాపూర్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఇన్స్పెక్టర్ తిరుపతిరావు, డీఐ కంతారెడ్డి, డీఎస్సై జగదీశ్వర్‌రెడ్డి, 8మంది కానిస్టేబుల్‌లను రివార్డు అందజేశారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూంలో జరిగినటువంటి పోన్లు, ల్యాప్ టాప్ చోరిని చేధించినందుకు గాను మేడ్చల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఇన్స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, ఏఎస్సై రాంచెందర్, ఇద్దరు కానిస్టేబుల్‌లను రివార్డు అందజేశారు. ఈకార్యక్రమంలో క్రైమ్స్ డీసీపీ కల్మేశ్వర్ సింగన్వర్, బాలానగర్ డీసీపీ సందీప్, ఏడీసీపీ క్రైమ్స్ నరసింహ్మారెడ్డి, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, డీఐలు, ఎస్సైలు, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అన్ని పార్టీల నాయకుల చూపు మునుగోడు వైపే

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** పోచారం మున్సిపాల్టితో పాటు ఘట్‌కేసర్ మండలంలోని గ్రామాలకు చెందిన అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు మునుగోడు ఎన్నికల బాట పట్టారు. రాష్ట్రంలో ఉప ఎన్నికలు జరుగుతున్నా మునుగోడు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పార్టీలు టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు నువ్వా నేనా అన్న రీతిలో ప్రచారం సాగుతుండగా అక్కడి నాయకుల కంటే బయట నుండి వెళ్లిన నాయకుల హడావుడి ఎక్కువగా కనిపిస్తుంది. ఘట్‌కేసర్ మండలానికి చెందిన టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉదయం లేస్తే మునుగోడులో తేలుతున్నారు. తమ తమ అభ్యర్థుల తరపున ప్రచారంలో పాల్గొంటున్నారు. మున్సిపల్‌కు చెందిన నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తమ ఇక్కడి పాలన వదలివేసి మునుగోడు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇక్కడి నుండి వెళ్లిన ఆయా పార్టీల నాయకులు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఎన్నికల ఓంటింగ్ దాదాపు 20 రోజులుండగా ప్రచారాన్ని మరింత ఉధృతంగా కొనసాగించేందుకు ఆయా పార్టీల నాయకులు నిమగ్నమయ్యారు. ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ఎన్నికల ప్రచారానికి వెళ్లుతుండటంతో ఇక్కడి పాలనను పంచాయతీలు, మున్సిపాల్టిల్లో ప్రక్కన పెట్టారు. ఇక్కడి సమస్యలపై దృష్టి పెట్టకుండా ప్రజాప్రతినిధులు ఇతర ప్రాంతానికి వెళ్లి ప్రచారం చెయ్యడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా ఇక్కడి ప్రజాప్రతినిధులు తాము ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రాంతంపై దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## మున్సిపల్ కమిషనర్ వసంతకు సన్మానం..వీడ్కోలు



ఘట్‌కేసర్ మున్సిపల్ నుంచి బదిలీపై వెళ్తున్న కమీషనర్ వసంతను సన్మానించి కానుక అందజేస్తున్న చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ తదితరులు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్ ఎన్.వసంత జల్‌పల్లికి బదిలీ కాగా గురువారం ప్రజాప్రతినిధులు, నాయకులు సన్మానం చేసి వీడ్కోలు పలికారు. పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ ఆధ్వర్యంలో కమీషనర్ వసంతను శాలువాతో సన్మానించి కానుక అందజేశారు. సౌత్‌ఇండియాలో క్లీన్‌సిటి విభాగంలో ఘట్‌కేసర్ మున్సిపాలిటీకి రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ నుంచి స్వచ్ఛసర్వేక్షన్ అవార్డు తీసుకురావడంలో కమీషనర్ అందించిన కృషి మరువలేనిదని ఆమె పేర్కొన్నారు. ఇక్కడి నుంచి జల్‌పల్లి మున్సిపల్ కమీషనర్‌గా వెళ్తున్న వసంతకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బొక్క సంగీత, చిల్కూరి హేమలత, బర్ల శశికళ, కడుపోల్ల మల్లేశ్, మేకల పద్మారావు, షేక్‌జహంగీర్, కుతాడి రవీందర్, మేనేజర్ మర్రి అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, మైసమ్మగుట్ట డైరక్టర్ దయ్యాల లలిత, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, నాయకులు కుతుబుద్దిన్, పాషాబేగం, పాయుమ్, జెసీఎస్ఎస్ కార్యదర్శి సార శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్, రాజబోయిన రాంచందర్‌యాదవ్, శివరాత్రి సురేశ్, మానుక కుమార్, గాజుల వీరేందర్, అస్లం, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారిణి

**ఆమనగల్లు, అక్టోబర్13, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలంలోని పలు గ్రామాలలో గురువారం జిల్లా వ్యవసాయాధికారిణి జి. గీత పర్యటించారు. స్థానిక ఏఓ అరుణకుమారితో కలిసి చంద్రాయణపల్లి, విఠాయిపల్లి, మంగళపల్లి, చింతలపల్లి గ్రామాలలో పర్యటించి ఆయా గ్రామాల రైతులతో మాట్లాడి పంటల రక్షణపై సలహాలు, సూచనలు అందజేశారు. రైతులు సాగు చేసిన పత్తి, వరి పంటలను వారు పరిశీలించారు. వరుసగా కురుస్తున్న అధిక వర్షాల మూలంగా సాగులో ఎదురౌతున్న సమస్యలు, వాటి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వ్యవసాయాధికారిణి గీత రైతులకు వివరించారు. కార్యక్రమంలో విస్తరణ అధికారిణి వాహిని, రైతులు తిప్పిరెడ్డి కొండల్‌రెడ్డి, సుగుమేటి వెంకటేశ్వరరెడ్డి, తిప్పిరెడ్డి అమ్రేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వరి పంటను పరిశీలించి రైతుతో మాట్లాడుతున్న డిఏఓ గీత, స్థానిక వ్యవసాయాధికారణి అరుణకుమారి

## ప్రజలు ట్రాఫిక్ ఆంక్షలు తప్పక పాటించాలి

**-ఏఎస్సై బాలకిషన్**



కొడంగల్‌లో వాహనాల తనిఖీలు చేపడుతున్న పోలీసులు

**కొడంగల్, అక్టోబర్ 13ప్రభాతవార్త** కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో గురువారం సాయంత్రం పోలీసులు నాకాబంధి తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎన్,కోటిరెడ్డి ఆదేశాల మేరకు సీఐ శంకర్ అద్వర్యంలో ఏఎస్సై బాలకిషన్, పోలీసు సిబ్బంది రోడ్డు మార్గాన వచ్చి పోయే వాహనాలను తనిఖీ చేశారు. అనుమానం వచ్చిన వాహనాలతో పాటు అనుమతులు లేని వాహనాలను తనిఖీ చేసి పోలీస్టేషన్‌కు తరలించారు. అలాగే వాహనాలకు సంభందించిన దృవపత్రాలు సరిగ్గా లేని వాటికి జరిమానా విధించారు. ఈ సందర్బంగా ఏఎస్సై మాట్లాడుతు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ అంక్షలు పాటించాలని లేని పక్షంలో జరిమానాలతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ద్విచక్ర వాహనాలను నడిపే వారు విధిగా హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలన్నారు. అంతేగాక వాహానాలు నడిపే సమయంలో వాహనాలకు సంభందించిన అన్ని దృపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అలాగే ప్రయాణిలకు తరలించే వాహనాలు పరిమితికి వాహనాల్లో ఎక్కించుకోరాదన్నారు. రోడ్డు మార్గంలో వెళ్తున్న భారీ వాహనాల్లో ఎద్దైనా అక్రమ రవాణాను అడ్డుకట్ట వేసేందుకు నాకాబంధి తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎఎస్సై తెలిపారు. ఈ సందర్బంగా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 15వ తేదీన తెలంగాణ క్రీడా పాఠశాలలో జిల్లా స్థాయి పోటీలు,ఎంపికలు

**శామీర్‌పేట, అక్టోబరు 13, ప్రభాతవార్త** ఈ నెల 15వ తేదీన తూంకుంట సమీపంలోని తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో బాలబాలికలకు అథ్లెటిక్స్ పోటీలు,ఎంపికలు నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసిషియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో అండర్ 14,16, 18,20 బాలబాలికలకు అథ్లెటిక్స్ పోటీలు, ఎంపికలు నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసిషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్టాన్లీ జాన్స్, కోశాధికారి కూరపాటి రాజశేఖర్‌లు పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీ ఉదయం స్థానిక తూంకుంటలోని తెలంగాణ క్రీడా పాఠశాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. పరుగుపందెం,త్రోయింగ్ ఈవెంట్స్, జంపింగ్, వరసగా 100 మీ.,200,400,600,, 800, 1000మీ.3,000, 5,000, 10,000మీటర్ల పరుగుపందెం, షాట్‌పుట్, జావెలిన్ త్రో, డిస్కస్‌గ్రో, లాంగ్‌జంప్, హైజంప్, పలు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. ఆసక్తి గల క్రీడాకారులు ఒరిజినల్ పుట్టిన తేదీ సర్టిఫికెట్స్, ఉదయం 7గంటల వరకు క్రీడాపాఠశాలకు చేరుకోవాలన్నారు. వివరాలకు నిర్వాహకులు రాజశేఖర్ 984 961273గల ఫోన్‌లో సంప్రదించవచ్చని అన్నారు.

## మన ఊరు-మన బడి పనులు నెలాఖరుకి పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ నిఖిల**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నిఖిల

**వికారాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న మౌలిక వసతుల నిర్మాణపు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధిత అధికారులు ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో మన ఊరు-మన బడి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొదటి విడతగా ఎంపికైన 41 పాఠశాలలకు అవసరమైన మేజర్, మైనర్ మరమ్మతులతో పాటు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టాల్సిన కాంపౌండ్ వాల్స్, కిచెన్ షెడ్స్,మరుగుదొడ్ల పనులు పూర్తి చేయాలన్నారు. పూర్తయిన పనులకు ఆకర్షనీయమైన పెయింటింగ్ పనులు చేపట్టాలన్నారు. ఇట్టి పనులకు అవసరమైన నిధులు అందించడం జరుగుతుందని, ఎలాంటి జాప్యం లేకుండా పార దర్శకంగా యుద్ధ ప్రతిపదికన ఈ నెలాఖరు వరకు పనులు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకదేవి, పం చాయతీ రాజ్ ఇఇ శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఇఇ లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరుగా టీచర్లు నమోదు చేసుకోవాలి

**-రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి**



కొల్తూర్ జడ్పీహైస్కూల్‌లో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అర్హతగల ఉపాధ్యాయులు ఓటరుగా నమోదు చేసుకోవాలని పత్రాలను అందజేసిన పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, పాల్గొన్న జిల్లా అధ్యక్షులు, తదితరులు

**శామీర్‌పేట, అక్టోబరు 13, ప్రభాతవార్త** టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అర్హత గల ఉపాధ్యాయులు అందరు ఓటరుగా నమోదు చేసుకోవాలని పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి.శ్రీపాల్‌రెడ్డి కోరారు. గురువారం మూడు చింతలపల్లి మండలంలోని కొల్తూర్, లక్ష్మాపూర్ గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను కలిసి ఓటరు నమోదు పత్రాలను ఆయన అందజేసి ఓటరు నమోదుపై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగ ఆయా గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి.శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఉపాధ్యాయులు అందరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. పిఆర్‌టియుటిఎస్ తరపున మూడుచింతలపల్లి మండలంలోని అన్ని గ్రామాల వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు ఫామ్ నెంబర్ 19ఇచ్చి జడ్పీహెచ్ఎస్ కొల్తూర్, లక్ష్మాపూర్ గ్రామాల్లోని ఉపాధ్యాయులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించటం జరిగిందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పిఆర్‌టియుటిఎస్ కృషి చేస్తుందన్నారు. ప్రమోషన్లు, బదిలీలు ఇప్పించే బాధ్యత పిఆర్‌టియుదని అన్నారు. శాసనమండలిలో ఉపాధ్యాయుల వాణిని వినిపించటానికి పిఆర్‌టియు అభ్యర్థిని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయులు అందరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులంత ఐక్యత చాటాలన్నారు. పిఆర్‌టియు అధికార అభ్యర్థిగ గుర్రం చెన్న కేశవరెడ్డి పోటీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఆయనను గెలిపించే బాధ్యత పిఆర్‌టియు ఉపాధ్యాయలందరిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వై.రామేశ్వర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి టి.శ్రీధర్, మండల బాధ్యులు మల్లిఖార్జున్, బాలశౌరెడ్డి, ఆనంద్‌రెడ్డి, పలువురు ఉపాధ్యాయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 15నుండి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ వార్షికోత్సవాలు

**పరిగి అక్టోబర్13,ప్రభాతవార్త :** పరిగిలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం శనివారం నుండి ప్రారంభించబడతాయని ఆలయ ధర్మకర్త ఎగిరే సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం,ఆదివారం,సోమవారం ఈమూడు రోజులు జరిగే వార్షికోత్సవ కార్యక్రమానికి వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## మునుగోడులో టీఆర్ఎస్ గెలుపు తథ్యం

**- టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్**



మంత్రి మల్లారెడ్డి మునుగోడులో చేపట్టిన ప్రచారంలో పాల్గొన్న మేడ్చల్ మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు దయానంద్ యాదవ్

**మేడ్చల్, అక్టోబర్ 13. ప్రభాతవార్త :** మునుగోడు ఎన్నికల్లో టీఆర్ఎస్ గెలుపు ఖాయమని మేడ్చల్ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్ అన్నారు. మునుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాల్లో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీ ప్రచారానికిదయానంద్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు నేతలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో చేపట్టినఅభివృద్దే మునుగోడులో జరిగే ఉప్ప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిబారీ మెజార్టితో గెలుపొందుతాడని ఆశాభావం వ్యక్తం చేశాడు. ప్రచారానికి అడు గడునాప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల టీఆర్ఎస్‌నేతలు పాల్గొన్నారు.

## ఏయూలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ ప్రదర్శన

**-సాంస్కృతిక కార్యక్రమాలు..బహుమతుల పంపిణీ**



వెంకటాపూర్‌లోని ఏయూలో జిల్లా యువ ఉత్సవ్‌ను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న వీసీ రామచంద్రం, విజయరావు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో గురువారం జిల్లా స్థాయి యువ ఉత్సవ్ 2022 ఘనంగా నిర్వహించారు. కేంద్ర యువజన వ్యవహారాల మంత్రిత్వశాఖ మంత్రి అనురాగ్‌సింగ్‌ఠాగూర్ ఆదేశాల మేరకు నెహ్రుయువ కేంద్రసంస్థ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వ ర్యంలో అనురాగ్ యూనివర్సిటీ సహకారంతో ఉత్సవం జరిపారు. నెహ్రు యువకేంద్ర సంఘటన్ రాష్ట్ర డైరెక్టర్ ఎఆర్.విజయరావు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయగా ఏయూ ఉపకులపతి ఎస్.రామచంద్రంతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి యువ ఉత్సవ్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా విజయరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న 623 యువ కేంద్రాల్లో జిల్లా స్థాయి యువ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని అనంతరం రాష్ట్రస్థా యి, జాతీయస్థాయి యువ ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నా రు. మిషన్ 2047 లక్ష్యంగా యువత నైపుణ్యతను సాధించి దేశాభివృ ద్ధిలో భాగస్వాములు కావాలని, జిల్లా స్థాయి ఉత్సవ్‌లో విజేతలకు రాష్ట్ర స్థాయి, అక్కడి నుంచి జాతీయస్థాయిలో పోటీలు ఉంటాయన్నారు. వివిధ కళాశాలలకు చెందిన 300 మంది విద్యార్థులు పాల్గొని వివిధ అంశాలలో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉత్సవ్‌లో నిర్దేశించిన ఆరు అంశాలలో యువత ప్రావీణ్యతను ప్రదర్శించి నగదు బహుమతులు పొందాలని ఆమె సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, యువజన సమ్మేళనం నిర్వహిం చి ఎంపికైన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమ తులను అందజేశారు. జిల్లా క్రీడా, యువజన శాఖ అధికారి మాట్లాడుతూ యువత తమ ఆధార్ నంబర్‌కు ఓటర్‌ఐడి కార్డును అనుసంధానం చేసు కోవాలని తెలిపారు. జ్యూరీ సభ్యులుగా చంచల్‌గూడ ప్రభుత్వ డిగ్రీ కళాశా ల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటరమణ, వివిధ కళాశాలల అధ్యాపకులు వ్యవహరించారు. ఈకార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ సమీన్‌ఫాతిమా, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ చెన్నకేశ్ మల్లేశ, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ అధికారులు పాల్గొన్నారు.



సమ్మె చేస్తున్న చేవెళ్ల మండలంలో పనిచేస్తున్న విఆర్ఎలు సమ్మె విరమణ చేస్తున్నట్టు చేవెళ్ల నయాబ్ తహసీల్దార్ క్రిష్ణాకు వినతి పత్రం అందజేస్తున్న చేవెళ్ల మండల విఆర్ఎ సంఘం అధ్యక్షుడు శంకర్, విఆర్ఎలు బషీర్, అంజయ్య, బాగ్య, అశోక్,బుచ్చయ్య, మహిపాల్,సత్తయ్య, సురీ, వెంకటయ్య తదితరులు (చేవెళ్ల - ప్రభాతవార్త)

## గుంతలరోడ్డుపై సిసితో మరమ్మత్తులు



సిసి రోడ్డు పనులను పరిశీలిస్తున్న చౌదరిగూడ సర్పంచ్ రమాదేవి రాములుగౌడ్

**ఘట్‌కేసర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** వర్షాలకు గుంతలమయంగా మారిన రోడ్డుకు సిసితో మరమ్మత్తులు చేయించారు. నారపల్లి-కొర్రెముల రోడ్డుపై పలు చోట్ల గుంతలు ఏర్పడి వాహన దారులు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. గుంతల్లో ప్రజాప్రతినిధులు అప్పుడప్పుడు మట్టిపోసి నప్ప టికి తిరిగి వర్షాలు పడగానే గుంతలు ఏర్పడుతుండటంతో శాశ్వత పరి ష్కరం కోసం సిమెంట్ కాంక్రీట్ వేయించారు. చౌదరిగూడ గ్రామపం చాయతీ పాలకవర్గం సహకారంతో పంచాయతీ నిధుల నుంచి రూ.1.50 లక్షలు కేటాయించి గుంతలు పడిన చోట్ల సిసి రోడ్డుగా చేయించారు. సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్, ఎంపిటిసి సభ్యులు పులకంటి భాస్కర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కుర్ర మహేందర్‌గౌడ్, వార్డుసభ్యులు దగ్గరుండి రోడ్డు వేయించారు.

## మద్యం తాగి యువకుడు మృతి

**శంకర్‌పల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** అతిగా మద్యం తాగి ఓ యువకుడు మృతి చెందాడు. శంకర్‌పల్లి పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం... పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన సమీర్ మండల్(27) కొన్నేళ్ల క్రితం కొండకల గ్రామానికి వచ్చాడు. గ్రామంలోని ఓ పరిశ్రమలో పనిచేస్తూ జీవనం సాగించేవాడు. కాగా గురువారం ఉదయం నుంచే అతిగా మద్యం తాగి పనిచేసే పరిశ్రమలో అచేతనంగా పడిపోయాడు. తోటి కార్మికులు గమనించి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయాడు. ఎస్సై కృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జిల్లాలలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని పట్టిష్టంగా అమలు చేయాలి

**-రాష్ట్ర విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి వాకటి కరుణ**



జూమ్ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి వాకటి కరుణ



జూమ్ సమావేశాన్ని తిలకిస్తున్న జిల్లా కలెక్టర్ నిఖిల, ఇతర శాఖల అధికారులు

**వికారాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** జిల్లాలలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని పట్టిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి వాకటి కరుణ అన్నారు. గురువారం నగరంలోని తన చాంబర్ నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా విద్యాధికారులు, మండల నోడల్ ఆఫీసర్లు, సెక్టోరియల్ అధికారులతో జరిగిన జూమ్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈఒఔ తొలిమెట్టు కార్యక్రమం ద్వారా ప్రాథమిక పాఠశాలలలో సమూల మార్పులు తీసుకురావడానికి ఉపా ధ్యాయులు, పర్యవేక్షణ అధికారులు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఎఫ్. ఎల్.ఎన్ కార్యక్రమము ద్వారా విద్యార్థులలో కనీస సామర్థ్యాలు సాధించాలని, అందుకుగాను అక్టోబర్ 31 వరకు 15 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమం చేపట్టి ఉపాధ్యాయులందరూ సోపానాల ఆధారంగా బోధన చేయా లని సూచించారు. బోధన అభ్యసన పరికరాలు ఉపయోగిస్తూ, పాఠ్యపుస్తకం ఆధారంగా చేసుకుని విద్యార్థులకు బోధించాలని తెలిపారు. విద్యాభ్యాసానికి ఉపయోగపడే లైబ్రరీలు నిర్వహించాలని, పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలని, గణిత సామర్థ్యాలు పెంపొందించేలా వివిధ కార్యక్రమాలు చేపట్టాలని సూచిం చారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధిత ఉపా ధ్యాయులు, పర్యవేక్షణ అధికారులతో మాట్లాడుతూ..జిల్లాలో ప్రత్యేక కార్యా చరణ కార్యక్రమాలు ఏర్పరుచుకొని పర్యవేక్షణ పటిష్టంగా జరిగే విదంగా చూడాలని విద్యాధికారులకు ఆదేశించారు. ప్రతి ఉపాధ్యాయుడు మాడ్యుల్ చదివి సిలబస్‌లోనే మంచిగా విద్యార్థులకు బోధించాలన్నారు. జిల్లాలో ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రైమరీ పాఠశాలల్లో విద్యా బోధనలో గుణాత్మక మార్పుతో సీ గ్రేడ్ నుండి ఏ గ్రేడ్‌కు తీసుకు రావాలన్నారు. ఇందు కు గాను ప్రతి వారం క్లస్టర్ లోని పాఠశాలలు సందర్శించి విద్యార్థి పురోగతిని పరిశీ లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవి న్యూ అధికారి అశోక్ కుమార్, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకదేవి, ప్రధానోపాధ్యాయులు, మం డల నోడల్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగా సమస్యల పరిష్కారానికి పోరాడాలి

**-పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్**

**చేవెళ్ల, అక్టోంబరు 13, ప్రభాతవార్త** దేశ వ్యాప్తంగా విద్యరంగంలోని సమస్యలను పరిష్కిరించేందుకు ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్ అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో పిడిఎ స్‌యు విద్యార్థి విభాగం డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ ....ప్రతి ఒక్కరికి ఉచితంగా నాణ్యమైన విద్య కోసం ఉస్మానియా అరుణ జార్జిరెడ్డి స్ఫూర్తితో సమస్యల పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. సమాజం లో కుల, మత, అంతరాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. సిఎం కెసిఆర్ ప్రైవేట్ కార్పోరేట్ విద్యసంస్థలకు కొమ్ముకాస్తుందన్నారు. తెలం గాణలో విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమౌతున్నారని, విద్యార్థులు ముకుమ్మడిగా పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. విద్యారంగంలో అనేక రకాల మర్పులు తీసుకువచ్చి ప్రభుత్వ విద్యను ప్రభుత్వమే నిర్వీర్యం చేస్తుంద న్నారు. ప్రస్తుతం పేద విద్యార్థులు చదువుకునేందుకు కష్టంగా మారిందన్నారు. విశ్వవిద్యాలయాల్లో టీచింగ్ నాన్ టిచింగ్ పోస్టులను భర్తి చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన సంక్షేమ హస్టళ్లల్లో పరిస్థితి చాలా ఇబ్బందికంగా ఉందన్నారు. విద్యార్థులకు పురుగుల అన్నం పెడు



చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో పిడిఎస్‌యు విద్యార్థి విభాగం డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్

తున్న సంబందిత అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. గత 6 సంవత్స రాల నుండి స్కాలర్‌షిప్‌లు,ఫీజురియంబర్స్ మెంట్‌లను కూడ మంజూరు చేయ డం లేదన్నారు. పిడిఎస్‌యు అద్వర్యంలో అదోళనలు చేసేందుకు సిదంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు ఖానాపూరం రాజేష్,జైపాల్, శ్రీకాంత్, అశోక్, రాజు, తదితరులు పాల్గోన్నారు.

# మూడు గ్రామాల చెరువుల్లో చేప విత్తనం వేసిన వైనం



నారాయణపూర్ గ్రామ చెరువులో ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో చేపవిత్తనం వేసిన గ్రామ సర్పంచు యు.రాంచందర్,పాల్గొన్న నాయకులు తదితరులు



మూడుచింతలపల్లి చెరువులో చేపవిత్తనం వేస్తున్న గ్రామ సర్పంచు జామ్ రవి, పాల్గొన్న తదితరులు

**శామీర్‌పేట, అక్టోబరు 13, ప్రభాతవార్త** నారాయణపూర్, ఉద్దెమర్రి, మూడుచింతలపల్లి గ్రామాల చెరువుల్లో ప్రభుత్వం అందజేసిన చేపవిత్తనంను ఆయా గ్రామా సర్పంచులు యు.రాంచందర్, వై.అనురాధరవీందర్‌రెడ్డి, జామ్ రవి, పలువురు నాయకులు పాల్గొని వేశారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని నారాయణపూర్‌లోని గ్రామ చెరువులో ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో చేప విత్తనం వేసే కార్యక్ర మం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు,సభ్యులతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగ మూడు చింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి గ్రామ పరిధిలోని అత్వెల్లి చెరువులో చేపవిత్తనంను ఆ గ్రామ సర్పంచు వై.అనురాధరవీందర్‌రెడ్డి పాల్గొని వేశారు. ఉద్దెమర్రి గ్రామ సమీపంలోని అత్వెల్లి చెరువులో చేపవిత్తనం ముదిరాజ్ సం ఘం వారి ఆధ్వర్యంలో వేయటం జరిగింది. గ్రామ సర్పంచు వై.అనురాధరవీం దర్‌రెడ్డితో పాటు గ్రామ నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు,సభ్యులు పాల్గొన్నారు. ఆ తరువాత మూడుచింతలపల్లి గ్రామ చెరువులో చేపవ్తితనంను ఆ గ్రామ సర్పంచు జామ్ రవి, పలువురు నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొని చేపవిత్తనంను చెరువులో వేశారు. ఆయా గ్రామాల ముది రాజ్ సంఘం నాయకులు,సభ్యులు కూడ పాల్గొని చేపవిత్తనంను చెరువుల్లో వదలటం జరిగింది.

## తహసీల్దార్‌గా సహదేవ్ బాధ్యతల స్వీకరణ

**రాయపోల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** రాయపోల్ మండల తహ సీల్దార్‌గా గురువారం సహదేవ్ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన సందీప్‌కుమార్ దుబ్బాకకు బదిలీపై వెళ్లడంతో జగదేవ్‌పూర్ మండల తహసీల్దార్‌గా పనిచేస్తున్న సహదేవ్‌ను రాయపోల్‌కు తహసీల్దార్‌గా నియ మించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతుల భూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా కార్యాలయంలో తమను సంప్రదించాలని కోరారు

## బాధిత కటుంబానికి బియ్యం వితరణ

**బెజ్జ oకి, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెరుకబండ గ్రామానికి చెందిన చెట్లపల్లి శేఖర్ అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందగా గురువారం మండల ఒరుగంటి యువసేన సభ్యులు బాధిత కుటు oబాన్ని పరామర్శించి 50 కిలలో బియ్యం అందించారు. కార్యక్రమం లో ఒరుగంటి యువసేన నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## ఛత్రపతి విగ్రహానికి అనుమతినివ్వాలి

**హుస్నాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** పట్టణంలో చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు అనుమతినివ్వాలని కోరుతూ శివాజీ యువ సేన కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. అను మతిని నిరాకరించిన పక్షంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరిం చారు. కార్యక్రమంలో అయిలేని మల్లిఖార్జునరెడ్డి, కవ్వ వేణు గోపాల్‌రెడ్డి, గుత్తికొండ విద్యాసాగర్, కురుమెల్లి శ్రీనివాస్, అక్కు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 15న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక

**మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** అండర్-14, 16, 18, 20 బాల బాలికలకు మెదక్ పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఈ నెల 15వ తేదీన ఉదయం 9 గంటలకు జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌లో రన్నింగ్, జంప్స్,త్రో విభాగాల్లో ఎంపికలు జరుగుతాయని అథ్లెటిక్స్ అసో సియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ.వెంకటరమణ, ఎ.మధుసూదన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో ప్రతిభ కనబరిచిన క్రీడా కారులను 22, 23వ తేదీల్లో వరంగల్‌లోని జేఎన్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.జిల్లాస్థాయి ఎంపికలకు వచ్చే క్రీడాకారులు వయస్సు ధృవీకరణ పత్రాన్ని తీసుకు రావాలని సూచించారు. ఇతర వివరాలకు 9963005540 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

### రాబోయేది అత్యంత శుభప్రదమైన సమయం

నాగారం అక్టోబర్13,ప్రభాతవార్త : రాబోయే అత్యంత శుభప్రదమైన సమ యం కోసం అమేజాన్ ధంతేరస్ స్టోర్‌ను ప్రకటించింది.ఇది బంగారం,వెండి నాణేలు, పండగ జ్యూవెలరీ,పూజా సామాగ్రి ,కిరాణా ఎలక్ట్రానిక్స్ పెద్ద ఉపకరణాలు ఇం కా ఎన్నో ప్రత్యేకంగా రూపొందించబడిన ఉత్పత్తుల శ్రేణిని తెచ్చింది.ధంతేరస్ స్టోర్ గొప్ప విలువ సౌకర్యానికి వేలాది అభివృద్ధి చెందుతున్న చిన్న మరియు మధ్యస్థ వ్యాపారాలు నుండి అతిపెద్ద ఎంపికను అందిస్తున్నట్లు వెల్లడించింది.

## అన్నిదానాల కన్నా రక్తదానం గొప్పది

**నర్సాపూర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** అన్నిదానాల కన్నా రక్తదానం గొప్పదని విష్ణు విధ్యాసంస్థల కార్యదర్శి ఆదిత్య పేర్కొన్నారు. బివిరాజు ఇంజనీరింగ్ కళాశాల స్థాపించి 25 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భం గా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగం గా గురువారం రక్తదాన శిబిరాన్ని ఆదిత్య డాక్టర్ రామకృష్ణారెడ్డితోకలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బివిరాజు జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేయడం జరుగు తుందన్నారు. రక్తదాన శిబిరంలో బివిరాజు ఇంజనీరింగ్ కళాశాల లెక్చరర్‌లు, సిబ్బంది, విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మిప్రసాద్, ప్రొఫెసర్‌లు దశరథరామయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన విఆర్ఎలు

**కొల్చారం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** మండలంలో నిరవధిక సమ్మె చేస్తున్న వీఆర్ఏలు ప్రభుత్వం వారి డిమాండ్లను పరిష్కరిస్తామని తెలపడంతో గురువారం తహసీల్దార్ చంద్రశేఖర్‌రావు, డిపి కిషోర్ లకు వీఆర్ఏల మండల అధ్యక్షులు అబ్బాస్ ఆధ్వర్యంలో వీఆర్ఏలతో కలిసి విధుల్లోకి చేరుతున్నట్లు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల వీఆర్ఏలు మాట్లాడుతూ ప్రభుత్వం మా డిమాండ్లను పరిష్కరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అబ్బాస్, వీఆర్ఏలు మాట్లాడుతూ గత కొన్ని రోజులనుండి వీఆర్ఏ లందరూ కలిసి సమిష్టిగా సమ్మె నిర్వహించగా ప్రభుత్వం స్పదించి మా డిమాండ్లను నెరవేర్చినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాట్లు వారు అన్నారు.

## బిజెపి గూటికి...

**నర్సాపూర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీకి చెందిన లింగాపూర్ ఉప సర్పంచ్ ఎరు కలి అక్మయ్య, గొల్లపల్లి, లింగాపూర్ గ్రామాలకు చెందిన టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు యువకులు బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. వారికి మల్లేష్‌గౌడ్ కండువాలు కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు విసుగుచెంది టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బిజెపిలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్ తోపాటు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగసాని సురేశ్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, బిజెవైఎం నాయకులుప్రేమ్‌కుమార్, బిజెపి పార్టీలో చేరిన గొల్లపల్లి, లింగాపూర్ గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీళ్లు రాక తప్పని తిప్పలు

**మిరుదొడ్డి, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రుద్రారంలో కొద్దిరోజులుగా మిషన్ భగీరథడ నీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. రోజుల తరబడి నీటి సరఫరా నిలిచిపోయిన పట్టించుకునే నాథుడు లేడని గ్రామ మహిళలు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్న అవి ఏ మాత్రం సరిపో వడం లేదని తెలిపారు. తాగునీటి కోసం నానాతంటాలు పడుతున్నామని సంబంధిత అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీటి సరఫరా చేయాలన్నారు.

## సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు కాంక్రీట్ పడవ తయారీ

**నర్సాపూర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** బివిఆర్‌ఐటి ఇంజనీరింగ్ కళాశా లలో నిర్వహిస్తున్న సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా గురువారం సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు వినూత్నంగా కాంక్రీట్ పడవను తయారు చేశారు. ఈ కాంక్రీట్ పడవను విష్ణు విద్యాసంస్థల చైర్మన్ కె.విష్ణురాజు, వైస్ చైర్మన్ రవిచంద్రన్, సెక్రటరీ ఆదిత్య విస్సు ంలు తిలకించి వారిని అభినం దించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మిప్రసాద్, విభాగ అధిపతి డాక్టర్ జి.శ్రీదేవి ఇలాంటి ప్రాజెక్టల వల్ల విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంచు కోవడానికి ఎంతో దోహదపడుతుందన్నారు.

### వినియోగదారుల అవసరాలను నెరవేర్చడమే లక్ష్యం

శామీర్‌పేట అక్టోబర్13,ప్రభాతవార్త : మొదటి వేరబుల్ బ్రాండ్ విస్తృత శ్రేణి స్మా ర్ట్ కనెక్టెడ్ పరికరాలను విడుదల చేసింది.ఈ పండుగ సీజన్‌లో స్మార్ట్ వాచ్‌లు, టిడబ్ల్యుఎస్ ఇయరబడ్‌లు,మరియు జీవనశైలి ఉత్పత్తుల విభాగాలలో 11ఉత్పత్తు లను విడుదల చేశామని కంపెనీ ప్రకటించింది.ఈ ఉత్పత్తులు అమెజాన్‌లో ప్రత్యే క ధరలకు అందుబాటులో ఉంటాయి.వినియోగదారుల డ్యూరబుల్ పరిశ్రమలో అనుభవం ఉన్న జైనా గ్రూప్ సైన్స్‌కు మద్దతు ఇస్తోంది.జెన్‌జీ వినియోగదారుల అవసరాలు ఆకాంక్షలను నెరవేర్చే లక్ష్యంగా సెన్స్ ఉత్పత్తులు శ్రేణి వినియోగ దారులకు అత్యుత్తమ అనుభవాన్ని అందించే పరిశ్రమలో మొదటి ట్రేడ్‌మా ర్క్‌లతో కూడిన సాంకేతికతలను కలిగి ఉందని వెల్లడించింది.

## ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్‌గా వేమనరెడ్డి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పురపాలక సంఘం కమీషనర్‌గా పశ్య వేమనరెడ్డి బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్ కార్యాల యంలో ఆయన నూతన కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించి సిబ్బందితో సమావేశం అయ్యారు. ఇంతకుముందు నల్లగొండ జిల్లా హలియా మున్సి పాలిటీలో కమీషనర్‌గా పనిచేసి గత మూడు నెలలుగా మున్సిపల్ పరిపాలనాశాఖ (సీడీఎంఏ) కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆయన ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్‌గా బదిలీపై వచ్చారు. ఇక్కడ మూడు సంవత్సరాల పాటు కమీషనర్‌గా విధులు నిర్వ హించిన వసంత రంగారెడ్డి జిల్లా జల్‌పల్లి మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లారు. ఈసందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ నూతన కమీషనర్ వేమనరెడ్డికి స్వాగతం పలికి బదిలీపై వెళ్లిన వసంతకు వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా నూతన కమీషనర్ వేమనరెడ్డి మాట్లా డుతూ ఘట్‌కేసర్ మున్సిపల్ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. ఈమేరకు ఆయన మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి వచ్చారు.

## జెసిఎస్ఎస్ ద్వారా ఇద్దరు వీవీలకు వేతనాలు అందజేత



ఘట్‌కేసర్ జడ్పీబాలికల ఉన్నత పాఠశాలలో వీవీలకు వేతనం అందజేస్తున్న కౌన్సిలర్ రవీందర్, మాజీ వార్డుసభ్యులు దేవేందం

**ఘట్‌కేసర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ఇద్దరు విద్యావాలీంటర్లకు జెసిఎస్ఎస్ సభ్యులు నెలవేతనాలు అందజేశారు. పాఠశాలలో హిందీ, తెలుగు టీచర్ల కొరత ఉండటంతో ప్రధానోపాధ్యాయు రాలు అనిత ఇద్దరు వీవీలను నియమించుకొని విద్యార్థులకు బోధన నిర్వహి స్తున్నారు. ఈమేరకు జనచైతన్యసేవాసమితి వ్యవస్థాపకులు-మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ సూచన మేరకు సభ్యులు ప్రతినెలా వీవీలకు వేతనాలు అందిస్తున్నారు. ఒక్క విద్యావాలీంటరకు రూ.7,000లు చొప్పున ఇద్దరికి రూ.14,000లను మున్సిపల్ కౌన్సిలర్ కుతాడి రవీందర్, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్‌లు అందజేశారు. ఈకార్యక్రమంలో జెసిఎస్ ఎస్ ప్రధాన కార్యదర్శి సార శ్రీనివాస్‌గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి శివరాత్రి సురేశ్, సభ్యులు ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్, ఆర్.రాంచందర్, వీరేందర్‌యా దవ్, కుమార్, సాయియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపాల్టీ బిజెపి అధ్యక్షుడిగా వేణుగోపాల్

**-జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి వెల్లడి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 13, ప్రభాతవార్త** నాగారం మున్సిపాల్టీ బిజెపి అధ్యక్షులుగా బుద్ధవరం వేణుగోపాల్ నియమి తులయ్యారు. గురువారం ఆయనన నియమిస్తూ మేడ్చల్ జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్‌రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. బుద్దవరం వేణుగోపాల్ రాష్ట్రీ స్వయం సేవక్ సంఘ్‌లో పనిచేశారని, 2014నుంచి 2018వరకు బిజెపిలో కీసర మండల ఓబిసి మోర్చ అధ్యక్షు నిగా, 2020 నుంచి ప్రస్తుతం ఇప్పటి వరకు జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులుగా పనిచేశారని ఆయన వివరించారు. అదే విధంగ గతంలో శామీర్‌పేట మండల ఇన్‌చార్జిగ పనిచేశారు. నాగారం మున్సిపాల్టీ బిజెపి అధ్యక్షులుగా బుద్ధవరం వేణుగోపాల్ నియమితులైనందున పార్టీ పటిష్టత కు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, అదే విధంగ కుల,మ తాలకు అతీతంగ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్క రించటానికి అందరికి అందుబాటులో ఉండి కృషి చేయాలని జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్‌రెడ్డి ఆయనకు సూచించారు.

## ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలి



చౌదరిగూడలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ రమాదేవి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో ఆసుపత్రులు నిర్వహించే వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని చౌదరిగూడ సర్పంచ్ బైరు రమాదేవి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం ఎల్‌బినగర్ కామినేని ఆసు పత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించగా సర్పంచ్ విచ్చేసి బిపి, కంటి పరీక్షలు చేయించుకొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈసంద ర్భంగా వైద్యురాలు మానస, సిబ్బంది 110 మందికి నేత్రపరీక్షలు చేసి 15 మందికి శస్త్రచికిత్స చేయాలని నిర్ధారించారు. ఎంపిటిసి సభ్యులు పులకంటి భాస్కర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పి.శోభారాణి, శిబిరం సమన్వయకర్త దేవేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**శామీర్‌పేట, అక్టోబరు 13, ప్రభాతవార్త** శామీర్‌పేట గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందారు. బుధవారం రాత్రి 11గంటల సమయంలో వర్షంకురుస్తున్న రోడ్డు ప్రమాదం జరిగింది. శామీర్‌పేట పోలీసుల,స్థానికుల కథనం ప్రకారం జగ్గంగూడ-సంప్‌బోల్ గ్రామానికి చెందిన కోడూరి భూపేందర్(30) బైక్‌పై వస్తూ వర్షం కురుస్తున్న సమయంలో శ్రీఎల్లమ్మ ఆలయ సమీపంకు చేరుకు న్నాక బ్రిడ్జిచేరువలో లారీని ఢీకొని కింద పడి మృతిచెందినట్లు, హెల్మెట్ ఉన్నప్పటికి దాని బెల్ట్ సరిగ్గా పెట్టకపోవటంతో తలకు తీవ్రగాయం అయి అక్కడే మృతిచెందినట్లు తెలిపారు. అయితే ప్రతి రోజు జగ్గంగూడ, సంప న్‌బోల్ నుంచి బైక్‌పై తూంకుంటలో ఉన్న మొబైల్‌షాప్‌కు వెళ్లి రావటం జరుగుతుంది. బుధవారం రాత్రి వర్షం కురుస్తున్న సమయంలో లారీని వెన క నుంచి ఢీకొనటంతో కిందపడి మృతిచెందినట్లు, హెల్మెట్ బెల్ట్ పెట్టక పోవటం వల్లనే హెల్మెట్ ఊడిపోయి ప్రమాదం జరిగి మృతిచెందినట్లు పే ర్కొన్నారు. హెల్మెట్ బెల్టు పెడితే ప్రాణం కోల్పోయేవారు కాదని అన్నారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కెజిబివిలో దరఖాస్తుల ఆహ్వానం

**జగదేవ్‌పూర్, అక్టోబర్ 13 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మోడల్ హాస్టల్‌లో ఖాళీగా ఉన్న స్వీపర్, అసిస్టెంట్ కుక్, స్కావెంజర్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వాని స్తున్నట్లు ఎంఈఓ ఉదయభాస్కర్‌రెడ్డి, కెజిబివి ప్రిన్సిపాల్ ఉమారాణిలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కస్తూర్బాగాంధీ పాఠశాలలో అసిస్టెం ట్ కుక్, స్వీపర్, స్కావెంజర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అదేవిధంగా మోడల్ హాస్టల్‌లో అసిస్టెంట్ కుక్ ఖాళీగా ఉందని తెలిపారు. 7వ తరగతి ఉత్తీర్ణులై 18 నుంచి 48 సంవత్సరాలలోపు వయస్సు కలిగి జగదేవ్‌పూర్ నివాసులైన మహిళలు ఈనెల 17వ తేదీ వరకు కెజిబివి పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**జగదేవ్‌పూర్, అక్టోబర్ 13 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన రజక సంఘం సంయుక్త కార్యదర్శి రాచకొండ రాజు గురువారం అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న రజక సం ఘం మండల అధ్యక్షుడు ఎల్లేశ్ నాయకులతో కలిసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే రాజు మృతి చెంద డం బాధాకరమని మృతునికి భార్య, కూతురు ఉన్నారని, వారి కుటుం బాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం గౌరవ అధ్యక్షుడు అక్కారం నర్సింలు, ఉపాధ్యక్షులు రాచ కొండ యాదగిరి, జూపల్లి రాజశేఖర్, వడ్లకొండ శ్రీనివాస్, ఎడపల్లి వెంక టయ్య, రాచకొండ ఆంజనేయులు, కోశాధికారి రాచకొండ బాల్‌నర్సయ్య, సంయుక్త కార్యదర్శి అక్కరాజు కనకయ్య, నాయకులు వడ్లకొండ శేఖర్, నారాయణ, నర్సింలు, రామమల్ల రమేష్, మర్కుక్ మండల రజక సంఘం నాయకులు గందమల్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహా నమోస్తుతే...

-యాదాద్రికి మహా పాదయాత్ర చేపట్టిన ఎంపిటిసి



అంతిరెడ్డిగూడ నుండి యాదాద్రికి పాదయాత్రగా వెళ్తున్న కాంగ్రెస్ ఎంపిటిసి దేవపల్లె కుమార్ తదితరులు.

**నందిగామ అక్టోబర్13,ప్రభాతవార్త :**
శ్రీకర శుభకర ప్రణవ స్వరూపుడు లక్ష్మి నరసింహుని దైవ దర్శనం కోసం నందిగామ ఎంపిటిసి-3 దేపల్లి కుమార స్వామి గౌడ్ బుధవారం గురుబ్రహ్మ శ్రీశ్రీశ్రీ సతీష్ నాయర్ గురుస్వామి ఆశీస్సులతో యాదాద్రి మహా పాదయాత్ర చేపట్టారు.ఈ మహాకార్యానికి షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై పాదయాత్రను ప్రారంభించారు.అంతిరెడ్డిగూడ గ్రామం నుండి యాదగిరి గుట్ట వరకు సాగే ఈ పాదయాత్ర దిగ్విజయంగా సాగాలని స్థానిక శ్రీ రామాంజనేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాదయాత్ర సురక్షితంగా కొనసాగి క్షేమంగా ఇంటికి వచ్చేలా దీవించమని స్వామివారిని వేడుకున్నారు.ఈ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శంకరయ్య గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు,ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,చంద్రాపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. పాదయాత్రలో డి.మల్లేష్,ఎం.యాదయ్య,అంజి,డి.శేఖర్, ఎం.రామస్వామి,పవన్ ,ఆనంద్,నర్సింలు, డి.సురేష్, ఎ.శేఖర్,కె. రమేష్, ఎ.జంగయ్య, ఎం.శ్రీకాంత్,డి.శ్రీశైలం,డి.కళ్యాణ్,డి.యాదయ్య, వేణు, తదితరులు ఉన్నారు.

## నందిగామ విద్యుత్ ఎఈ ఈశ్వర్ బదిలీ

**నందిగామ అక్టోబర్13,ప్రభాతవార్త :** నందిగామ మండల విద్యుత్ ఎఈగా విధులు నిర్వహిస్తున్న చిర ఈశ్వర్ కేశంపేటకు బదిలీ అయినట్లు షాద్‌నగర్ విద్యుత్ డిఈ యాదయ్య తెలిపారు.ఈయన స్థానంలో కడ్తాల్ మండల విద్యుత్ ఎఇ శ్రీధర్ నందిగామకు వస్తున్నట్లు చెప్పారు. భారీ వర్షాలు కారణంగా విద్యుత్ సరఫరాలో మరమ్మతుల కారణంగా అంతరాయం కల్గుతుందాన్ని చింతిస్తున్నామన్నారు.అందుకు విద్యుత్ వినియోగదారులు,పారిశ్రామికవేత్తలు ,రైతులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.కొత్తగా వస్తున్న ఎఈ శ్రీధర్ శనివారం విధులను స్వీకరిస్తారని పేర్కొన్నారు.

## వార్డును దశలవారీగా అభివృద్ధి చేస్తా : చైర్మన్

-డ్రైనేజీ పనులకు భూమిపూజ



డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న చైర్మన్,తదితరులు

**నాగారం అక్టోబర్ 13,ప్రభాతవార్త :**
వార్డును దశలవారీగా అభివృద్ధి చేస్తానని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 17వ.వార్డు సత్యనారాయణ కాలనీ రోడ్ నెంబర్7లో మున్సిపల్ జనరల్ నిధుల నుండి 4లక్షల రూపాయలతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులకు చైర్మన్ చంద్రారెడ్డి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే తగు చర్యలు తీసుకుంటామని కాంట్రాక్టర్లను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,కౌన్సిలర్ అన్నం రాజు లావణ్య శ్రీనివాస్,జనరల్ మేనేజర్ మధుసూదన్,కాలనీ అధ్యక్షుడు రఘుప్రసాద్,రెడ్యా నాయక్,నాగరాజు,కాలనీ వాసులు,మున్సిపల్ సిబ్బంది,పాల్గొన్నారు.

## వార్డును సుందరీకరణగా తీర్చిదిద్దుతా : కౌన్సిలర్

-పూల మొక్కలు నాటిన మాదిరెడ్డి వెంకట్ రెడ్డి



కాలనీ సభ్యులతో పూల మొక్కలు నాటుతున్న స్థానిక కౌన్సిలర్ దృశ్యం

**నాగారం అక్టోబర్13,ప్రభాతవార్త :**
వార్డును సుందరీకరణగా తీర్చిదిద్దుతానని నాగారం మున్సిపల్ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 15వ.వార్డు ఈస్ట్ గాంధీ నగర్ కాలనీ సభ్యులతో కలిసి స్థానిక కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి పూల మొక్కలను నాటారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ....వార్డు రంగురంగుల పూలతో కన్నులకు కమనీయంగా కాలనీ సుందరీకరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కాలనీ పచ్చదనంతో ఆహ్లాదకరంగా మారాలంటే నాటిన మొక్కలను నీరు పోసి వాటిని సంరక్షించే పూర్తి బాధ్యత మనమే తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి,సురేష్,కాలనీ వాసులు,పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన వీఆర్ఎలు



విదుల్లో చేర్చుకోవాలని ఉప తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న వీఆర్ఎలు

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 13,(ప్రభాతవార్త):**
గత 80రోజులుగా తమ డిమాండ్‌లు పరిష్కరించాలని వీఆర్ఎలు చేపట్టిన సమ్మెను గురువారం విరమిస్తున్నట్లు తెలిపారు. జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వీఆర్ఎలు వీఆర్ఎ జేఏసీ ఆదేశానుసారం విధుల్లో చేరుతున్నట్లు ఉప తహసీల్దార్ అర్షద్‌కు సమ్మె విరమణ పత్రాన్ని అందించారు. ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో వీఆర్ఎల న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారానికి సానుకూల స్పందన రావడంతోనే సమ్మె విరమించినట్లు మండల వీఆర్ఎల సంఘం అధ్యక్షుడు బ్రహ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఎలు రామస్వామి, వెంకట్‌రామ్‌రెడ్డి, యాదయ్య, వెంకటేష్,రాములు, రాజు,పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఆమనగల్లు, అక్టోబర్13, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామానికి చెందిన గుర్రం దేవేందర్ అనారోగ్యంతో కన్నుమూసాడు. పేద కుటుంబానికి చెందిన దేవేందర్ కన్నుమూతతో కుటుంబసభ్యులు తీవ్ర విషాదానికి లోనైన్నారు. విషయం తెలుసుకున్న ఆమనగల్లు పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షుడు సుంకిని రాఘవేందర్‌రెడ్డి బాధిత కుటుంబానికి రూ. 5వేలు ప్రకటించగా, దానిని స్థానిక పద్మశాలి సంఘం ప్రతినిధులతో కలిసి ఎంగలి బాలకృష్ణ అందజేశారు.మృతుడు దేవేందర్‌కు భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, చంద్రశేఖర్, మన్నగిరి, అప్పంశ్రీను, మన్న మురళీధర్, చెరుకు రవి, మామిడిశెట్టి రవి, బోడ లింగం తదితరులు ఉన్నారు.

# ముదిరాజ్‌లకు వెంటనే బిసి కమిషన్ న్యాయం చేయాలి

-పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ ముదిరాజ్



జ్ఞానేశ్వర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ముదిరాజ్‌లు

**పరిగి అక్టోబర్13,ప్రభాతవార్త :**
పరిగి మున్సిపల్ పరిధిలోని అమరవీరుల చౌరస్తాలో గురువారం పరిగి మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ హాజరై మాట్లాడుతూ....ముదిరాజుల చిరకాల స్వప్నానని గుర్తించి బిసి-డి నుంచి బిసి-ఎలోకి మార్చేందుకు సుప్రీం కోర్టు ఇచ్చిన సానుకూల ఆదేశాలను హర్షస్తూ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకోవడం జరుగుతుందన్నారు.గత 12 ఒవత్సరాలుగా ముదిరాజుల చిరకాల స్వప్నాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లి పోరాడిన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.సుప్రింకోర్టు ఇచ్చిన ఆదేశాలను అనుసరిస్తూ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు స్పందించి చిరకాల స్వప్నాన్ని నేరవేర్చాలని తమ జాతికి న్యాయం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.మాణిక్యం ముదిరాజ్,పరిగి వైస్ ఎంపిపి సత్యానారాయణ ముదిరాజ్,సర్పంచ్‌లు వెంకటయ్య ముదిరాజ్,శ్రీనివాస్ ముదిరాజ్, నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు దోమ రామచంద్రయ్య,నియోజకవర్గ ముదిరాజ్ మండల ముదిరాజ్ పెద్దలు శేరి బుచ్చయ్య ,రామస్వామి, అనంతయ్య,ముకుంద నాగేశ్వర్,పరిగి కో ఆప్షన్ సభ్యులు ముకుంద శేఖర్ ముదిరాజ్,హనుమంత్ ముదిరాజ్,కుదుముల యాదయ్య ముదిరాజ్,మహిపాల్ ముదిరాజ్,జనార్ధన్ ముదిరాజ్,శ్రీను ముదిరాజ్,బందయ్య ముదిరాజ్,శ్రీశైలం ముదిరాజ్,మాణిక్యం,దోమ శ్రీశైలం,పర్షమోని బాబు,సంతోష్, రాజు,తేజా, యాది, చిన్నయ్య,వెంకటేష్,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# ఏజెంట్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి

- లియాఫీ జడ్చర్ల-షాద్‌నగర్ ఎల్ఐసీ అధ్యక్షుడు కాట్న రాంచంద్రయ్య.
- షాద్‌నగర్ బ్రాంచ్‌లో ధర్నా చేస్తున్న ఎల్ఐసీ ఏజెంట్లు



షాద్‌నగర్ ఎల్ఐసీ బ్రాంచ్ వద్ద ధర్నా చేస్తున్న ఎల్ఐసీ ఏజెంట్లు

**షాద్‌నగర్, అక్టోంబర్ 14, (ప్రభాతవార్త) :**
ఎల్ఐసీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసే ఏజెంట్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే నేరవేర్చాలని ఎల్ఐసీ ఏజెంట్లు గత నాలుగు రోజులుగా ఎల్ఐసీ కార్యాలయం ఎదుట ధర్నాలు చేస్తున్నారు. ధర్నాలో భాగంగా గురువారం షాద్‌నగర్ ఎల్ఐసీ బ్రాంచ్ ముందు లియాఫీ జడ్చర్ల-షాద్‌నగర్ ఎల్ఐసీ అధ్యక్షుడు కాట్న రాంచంద్రయ్య ఆధ్వర్యంలో ఎల్ఐసీ ఏజెంట్లు నల్లబ్యార్జీలు ధరించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎల్ఐసీ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసే ఏజెంట్లకు గ్రాట్యూటీ 20 లక్షలు పెంచాలని ఆయన కోరారు. అదేవిధంగా ఏజెంట్ల కమీషన్ 2015, 2016 సంవత్సరాలకు సంబంధించిన ఐఆర్‌డీఏలను గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం పెంచాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఏజెంటుకు గ్రూప్ మెడీక్లయిమ్ వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీము, కంట్రీబ్యూటరీ ప్రావిడెంట్ ఫంట్ స్కీంలను వెంటనే ప్రవేశ పెట్టాని ఆయన ప్రధానంగా కోరారు. అదేవిధంగా ప్రతి ఏజెంట్‌కు గ్రూప్ ఇన్సూరెన్స్ పెంచాలని, వారి పిల్లలకు ఎడ్యూకేషన్ అడ్వాన్స్ ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. 5శాతం వడ్డీతో క్లబ్ ఏజెంట్లకు హౌసింగ్ లోన్స్ ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఏజెంటుకు క్లీయా సదుపాయాలు పెంచాలని అన్నారు. ఏజెంట్ల న్యాయమైన డిమాండ్లను సంస్థ వెంటనే తీర్చి ప్రతి ఏజెంట్ అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా ఆయన ఎల్ఐసీ సంస్థను కోరారు, అదేవిధంగా ఈ డిమాండ్లు సంస్థ ఎండీకి తెలిసే విధంగా ప్రతి ఏజెంటు టెలిగ్రామ్ ద్వార మెసేలు పంపించాలని ఆయన ఏజెంట్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో లీయాఫీ ఎల్ఐసీ కోశాధికారి హసకంటి రాజు, లీయాఫీ హైదరబాద్ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చెర్కపల్లి వెంకటయ్య, సీనియర్ ఎల్ఐసీ ఏజెంట్లు ఎల్.మోహన్‌రెడ్డి, కె.సత్యం, కె.కృష్ణయ్యగౌడ్, ఎం.సాయిరెడ్డి, చిందం యాదయ్య, ఎం.డి.రజాక్, సరితా మల్లారెడ్డి, నరేసకుమార్, కె.నర్సింలు, గుబ్బా చంద్రశేఖర్ తదితర ఎల్ఐసీ ఏజెంట్లు పాల్గొన్నారు.

## నందిగామలో వేగవంతమైన రోడ్డు విస్తరణ పనులు

-సర్వే పనులను పరిశీలించిన సర్పంచ్



రోడ్డు విస్తరణ పనుల్లో సర్వేయాంత్రం ద్వారా పరిశీలిస్తున్న సర్పంచ్

**నందిగామ అక్టోబర్13,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నందిగామ ముఖద్వారంలో కోనసాగుతున్న రహదారి విస్తరణ పనులను గురువారం సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి పరిశీలించారు.నందిగామకు వచ్చే రాకపోకలకు ఇబ్బందులు కల్గకుండా ,అందరికి సౌకర్యంగా ఉండేందుకు అందరి సలహా,సూచన మేరకు ఆర్‌అండ్‌బి శాఖ అధికారులు రోడ్డు మ్యాప్ మేరకు విస్తరణ పనులు చేపడుతున్నారని దీనికి అందరూ సహకరించాలని సర్పంచ్ కోరారు.

## కులవృత్తులకు ప్రభుత్వం పెద్దపీట



తీగల నారాయణ చెరువులో చేప పిల్లలను వదులుతున్న సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి

**కీసర,అక్టోబర్13,ప్రభాతవార్తః**
కులవృత్తులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి అన్నారు.గురువారం గోదుమకుంట గ్రామంలోని తీగల నారాయణ చెరువులో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ఆధ్వర్యంలో అందజేసిన 28,500 చేపపిల్లలను సర్పంచ్ చెరువులో వదిలేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్నదని,తెలంగాణ వచ్చిన తరువాతనే మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్,పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి,ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు,వార్డు సభ్యులు పుట్ట బాలరాజుగౌడ్,చీర శేఖర్,కురుమ రజిత శ్రీ మహేష్,సామల ప్రేమ్‌నాథ్‌రెడ్డి,తాండూరి సంధ్య దశరథ్,నాచారం పద్మ యాదగిరిగౌడ్,మంచాల స్వరూప పెంటయ్య,జంగం శివలింగం యాదవ్,కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌టీపి యువజన గ్రామ కమిటీ ఎన్నిక



నియామకపత్రం అందజేస్తున్న అధ్యక్షులు శివప్రసాద్

**మాడ్గుల,అక్టోబర్13,ప్రభాతవార్త:-**
మాడ్గుల మండలంలోని కలకొండలో వైఆర్ఎస్‌టీపి గ్రామ కమిటీని ఎనుకున్నట్లు మండల అధ్యక్షులు ఏర్పుల శివప్రసాద్ ఒక్క ప్రకటణలో తెలిపారు.యువజన అధ్యక్షులుగా పులి ఆంజనేయులు,ఉపాధ్యక్షులుగా అందుగుల శివ,ప్రధాన కార్యదర్శిగా రవి,కోశాధికారిగా యండి సల్మాన్,సోషల్‌మీడియా కార్యదర్శిగా జంగయ్య,సలహాదారులుగా వెంకటేష్,రషీద్,శ్యామ్,శివ,మహేష్‌లను నియమించినట్టు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా యువజన అధ్యక్షులు ఏర్పుల శివప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు ఇందుజారెడ్డి,కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జి చీమర్ల అర్జున్ రెడ్డి,అదేశాలతో మండలంలోని ప్రతి గ్రామంలో కమిటీలు ఏర్పటు చేస్తామన్నారు.పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు.

## నేడు కొందుర్గుకు ఎమ్మెల్యే రాక...

**కొందుర్గు, అక్టోంబర్ 13, (ప్రభాతవార్త) :** కొందుర్గు మండల కేంద్రంలోని షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ పథకాలకు ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు శుక్రవారం చెక్కులు పంపిణీ చేయనున్నట్లు గురువారం కొందుర్గు తహసీల్దార్ రమేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసే చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఎల్‌వోసి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



గణేష్‌కు ఎల్‌వోసి చెకు ్కను అందజేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**యాచారం, అక్టోబర్ 13 ప్రభాతవార్త**
యాచారం మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన ముక్కెరి సత్తయ్య అనారోగ్యంతో భాదపడుతూ హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా కుటుంబ సభ్యులు స్థానిక నాయకుల సహకారంతో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని సంప్రదించారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి గురువారం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లక్ష రూపాయల ఎల్‌వోసిని మంజూరు చేయించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సత్తయ్య కుమారుడు గణేష్‌కు స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, సర్పంచ్ నర్సి రెడ్డి పాల్గొన్నారు.

## ఏబివిపి రాష్ట్రీయ కలమంచు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న కళ్లెం సూర్యప్రకాష్

**షాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**
ఏబీవీపీ రాష్ట్రీయ కలమంచు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాష్ తెలిపారు. గురువారం షాబాద్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఈనెల 15న షాబాద్ మండల కేంద్రంలో ఎంఎస్ గార్డెన్‌లో విభాగం రాష్ట్రీయ కలమంచ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని నగర స్థాయిలోని విద్యార్థులు, రాజకీయ నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు హాజరవుతున్నట్లు తెలిపారు. కావున కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామన్నారు. ఈకార్యక్రమంలో నగర కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు ప్రవీణ్, శివ, రామకృష్ణ, నందు, వేణు, అభినవ్ తదితరులు ఉన్నారు.

## దశదిన కర్మకు హాజరైన పదవ తరగతి మిత్రులు



**తలకొండపల్లి అక్టోబర్13,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావు పేట గ్రామానికి చెందిన వెలమల జంగయ్య తల్లి చలమల రాములమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందింది.గురువారం వారి స్వగ్రామం వెంకటాపూర్‌లో దిశదినకర్మ నిర్వహించడంతో తోటి మిత్రులు,పదవ తరగతి క్లాసమెంట్స్ అందరూ హాజరై మిత్రుని తల్లి మృతి చెందాడంతో జంగయ్యతో కలిసి పదవ తరగతి వరకు చదువుకున్న మిత్రుని ఆపదలో కష్టసుఖాల్లో పాలు పంచుకోవాలనే ఉద్దేశ్యంతో హాజరై ఓదార్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో చలమల జంగయ్య అతని మిత్రులు కె.చంద్రశేఖర్, కె.శేఖర్,దరువుల శంకర్,మొత్తాల వెంకటయ్య (కమల్) భాస్కర్ రెడ్డి, తిరుపతి రెడ్డి,జంగారెడ్డి,బుర్ర పాండు,ఇస్లావత్ లాక్య నాయక్, గ్రామస్తులు,వరికుప్పల జంగయ్య,భీమ్ లాలా నాయక్,చక్రి నాయక్,కుటుంబ సభ్యులు,బాలకిష్టయ్య,నరసింహా,తదితరులు పాల్గొన్నారు.

## చౌదరిగూడలో జోరు వాన

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 13, (ప్రభాతవార్త):** వర్షాకాలం ముగుస్తూ పంటలు కోత ధశకు వస్తున్న వర్షాలు మాత్రం రోజు రోజుకు జోరందుకుంటునే ఉన్నాయి. గురువారం మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఓ మోస్తారు వర్షం కురిసింది. చౌదరిగూడలో కురిసిన వర్షానికి సంతలోని కూరగాయల వ్యాపారులు, రైతులు విక్రయాలు చేసుకోవడానికి అవస్తలు పడ్డారు. అంతే కాకుండ నిండుకుండల్లావున్న చెరువులు మరోసారి అలుగులు పారాయి. వాగులు వంకలు పొండిపొర్లాయి.

## విద్యార్థులకు వ్యాస రచన పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కంటి వైద్య నిపుణులు మెండెం చంద్రశేఖర్‌గుప్త

**ఆమనగల్లు, అక్టోబర్13, ప్రభాతవార్త:**
ఆమనగల్లు మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం 23వ ప్రపంచ దృష్టి దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు మెండెం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు మానవ జీవితంలో కన్ను-దాని ప్రాధాన్యత అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీలకు విద్యార్థుల నుండి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై వ్యాసరచన పోటీలలో పాల్గొని ఉత్సాహంగా వ్యాసం రాసారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవంలో మెండెం చంద్రశేఖర్ ఆరోగ్యవంతమైన నేత్రాల పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. నేత్రదానం రేచీకటి, కళ్ళ వ్యాయామం వంటి వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జిల్లెల సుదర్శన్‌రెడ్డి, దూసకంటి శ్రీధర్, నిరంజన్, రామస్వామి, ఆచారి, మహేశ్, దినేష్, క్రాంతికుమార్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సన్‌రైజ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు



**శంషాబాద్ అక్టోబర్13,ప్రభాతవార్త :**
రెడ్డి సేవా సమితి శంషాబాద్ సన్ రైజ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఎంఎంఆర్ గార్డెన్‌లో గతవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో కంటి సమస్యలు ఉన్న వారిని గుర్తించి 25మందికి ఉచిత కంటి శాస్త్ర చికిత్సలు నిర్వహించి మరో 125 మందికి ఉచితంగా కళ్ళజోళ్లను అందజేశారు.రెడ్డి సంఘం సహకారంతో శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి ఉచిత రవాణా భోజన వసతి ఏర్పాటు చేశారు.ఉచిత కాటరాక్ట్ శస్త్ర చికిత్సలు ,ఉచిత కళ్లజోళ్లు పంపిణీ కార్యక్రమం గురువారం సన్‌రైజ్ హాస్పటల్ ప్రాంగణలో కళ్లజోళ్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో సన్‌రైజ్ హాస్పిటల్స్ యాజమాన్యం కొలను రామ్ రెడ్డి, రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు శ్రీ దేవరంపల్లి బుచ్చిరెడ్డి,ప్రధాన కార్యదర్శి మల్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,ఉపాధ్యక్షుడు కూచిరెడ్డి శంకర్ రెడ్డి,సహాయ కార్యదర్శి కొలను జగ్జీవన్ రెడ్డి,వెంకట్ రెడ్డి,జయేందర్ రెడ్డి,మోహన్ రెడ్డి,రాజిరెడ్డి, పెంటా రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,పలువురు రెడ్డి సేవా సమితి కార్యవర్గ సభ్యులు, హాస్పిటల్ సిబ్బంది,ఉచిత చికిత్సలో లబ్ధి పొందిన పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే ఆరోపణలు



సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకలు

**తలకొండపల్లి అక్టోబర్13,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండలంలోని చీపునుంతల గ్రామంలో అమ్రావాయి చెరువు వద్ద అలుగు పనులు మాజీ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్ నాణ్యత లేకుండా చేపట్టారని మాజీ జాతీయ బిసి కమిషనర్ సభ్యులు ఆచారి ఆరోపించడం సమంజసం కాదని చీపునుంతల టిఆర్ఎస్ నాయకులు అన్నారు.2009 సంవత్సరంలో నల్గొండ జిల్లాకు చెందిన ఓ కాంట్రాక్టర్ పనులు చేశారని తెలిపారు. ఎవరో చేసిన కాంట్రాక్టు పనులు శ్రీనివాస్ యాదవ్ చేశారని నాణ్యతలేని పనులు చేశారని ఆరోపించడం సమంజసం కాదని అన్నారు.శ్రీనివాస్ యాదవ్ ఎక్కడ కాంట్రాక్టు పనులు చేసిన నాణ్యతతో పనులు చేస్తారని స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ,మాజీ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్‌పైన బురదజల్లే ప్రయత్నం చేస్తూ రాజకీయ లబ్ధి కోసమే ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.కనీస అవగాహన లేకుండా ఒకరిపై విమర్శలు చేయడం ఆచారికి తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నరోత్తం రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి జగన్ రెడ్డి,సీనియర్ నాయకుడు జనార్ధన్ రెడ్డి,వార్డు సభ్యులు బాల కుమార్ గౌడ్,పర్వతాలు యాదవ్,రాజు,రమేష్ గౌడ్, శేఖర్, చెన్న కేశవులు,శ్రీనివాస్,మహేష్,బ్రహ్మాచారి,తిరుపతి రెడ్డి,పెంటయ్య, జంగయ్య, రాములు,రఘుస్థానిక నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి అక్టోబర్13,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మీసాలా శ్రీను చనిపోవడంతో కుటుంబ ఆర్థికంగా ఇబ్బందిలో ఉంది విషయం వీరన్నపల్లి సర్పంచ్ నాగమణి లింగం గౌడ్ ద్వారా తెలుసుకునన ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి,రాఘవేందర్ రెడ్డి వెంటనే స్పందించి ఆ కుటుంబానికి 5వేల రూపాయలను ఆర్థిక సాయంగా ఆయన భార్య కుమారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనురాధ,నరేందర్,ఐక్యత పౌండేషన్ సభ్యులు నునే రాఘవేందర్,మిన్నల వినయ్,మిసాలా పెంటయ్య, పరమేశ్,రాములు, మైసయ్య,వెంకటేష్,బాలు,తదితరులు పాల్గొన్నారు.

## పూలే అంబేద్కర్ జ్ఞాన జాతరను జయప్రదం చేయండి

**తలకొండపల్లి అక్టోబర్13,ప్రభాతవార్త :** ఆమనగల్ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించే పూలే అంబేద్కర్ జ్ఞాన జాతరను జయప్రదం చేయాలని పూలే అంబేద్కర్ జ్ఞాన జాత కో ఆర్డినేటర్ జి.సుధాకర్,పూలే అంబేద్కర్ జిల్లా అధ్యక్షుడు దరువుల శంకర్,ప్రజాసంఘాల జేఏసి కన్వీనర్ కొమ్ము తిరుపతి, జ్ఞాన జాత కన్వీనర్ బిక్షపతిలు తెలిపారు.రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలో శుక్రవారం కళ్యాణి గార్డెన్‌లో ఉదయం 10:30 గంటలకు కార్యక్రమం ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కేంద్ర సాహిత్య అకాడమీ బహుకరణ ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నందున కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల దళిత సంఘాల నాయకులు,ప్రజా సంఘాలు,విద్యార్థి సంఘాలు నాయకులు, ప్రజాప్రతినిధులు,విరివిగా హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.పూలే అంబేద్కర్ ఆలోచనా విధానంతో దళిత మేధావులు ప్రజాస్వామిక వాదులు అనగారిన వర్గాల ప్రజల చైతన్యం కోసం సమావేశం నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ జి.సుధాకర్,అంబేద్కర్ జాతర రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దరువుల శంకర్,సంఘాల జేఏసి కన్వీనర్ తిరుపతి,జన్మజాత కన్వీనర్ భిక్షపతి, గోడియ్య వెంకటయ్య, అంజయ్యతో పాటు ఆయా గ్రామాల కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పలువురు నాయకులు

## ఎస్ఐ శ్రీనివాస్ కుటుంబానికి చెక్కు అందజేత



శ్రీనివాస్ కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎస్పీ కోటిరెడ్డి

**ప్రభాతవార్త వికారబాద్ జిల్లా ప్రతినిధి :**
డిఎస్‌బిలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ శ్రీనివాస్ యాదవ్ మరణించడంతో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ కోటిరెడ్డి 7లక్షల 49వేల 250 రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి కోటి రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. జిల్లాకు ఎస్ఐ శ్రీనివాస్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ఎటువంటి అవసరం ఉన్న స్వయంగా కలిసి చెప్పవచ్చని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఓ వందన, బడ్జెట్ సూరిండెంట్ మొనప్ప, పోలీస్ ప్రెసిడెంట్ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి బోధనలు అనుసరణీయం

**-షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్**



అంతిరెడ్డిగూడలోని దేవాలయంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

**నందిగామ అక్టోబర్13, ప్రభాతవార్త :**
కలియుగ అవతార పురుషుడు, కాలజ్ఞాని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి బోధనలు నిజ సత్యాలని, ఆ మహాజ్ఞాని దేవాలయంలో వారోనికి ఒక రోజు అన్నదానం చెద్దామని దానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను, కార్యకర్తలను కోరారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక దృక్పథాన్ని అలమర్చుకోవాలని సూచించారు. ప్రశాంతమైన గుడి ప్రాంగణంలో వారానికి ఒకరోజు భక్త జనులకు భోజన సౌకర్యం కల్పించడానికి తాను సిద్ధమన్నారు. అన్నదానం మహాదానమని దైవ సన్నిధిలో అన్నదానం చేయడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఈ మహా కార్యానికి స్వంత ఖర్చులు వెచ్చిస్తామని, ఈ శుభ సంకల్పానికి అందరూ తోడ్పాటునందించాలని కోరారు. ఈ చర్చా కార్యక్రమంలో ఎంపిటిసిలు చంద్రాపాల్ రెడ్డి, కొమ్ము కృష్ణ, దేపల్లే కుమార స్వామి గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శంకరయ్య గౌడ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా వస్తువులు అందజేత



విద్యార్థులకు వస్తువులను అందజేస్తున్న పారిశ్రామికవేత్త ఆనంద్ ప్రసాద్

**మేడ్చల్, అక్టోబర్ 13. ప్రభాతవార్త :**
గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 500 మంది విద్యార్థులకు ఉచితంగా టై, బెల్ట్, బ్యాడ్జిలను పారిశ్రామికవేత్త ఆనంద్ ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడేతాము అనుకున్న లక్ష్యాలను నెరవేర్చు కోగలుగుతారని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడురంగాచారి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉచితంగా వస్తువులు అందజేయడం హర్షనీయమని, భవిష్యత్‌లో విద్యార్థులు ఓ స్థాయికి వచ్చిన తరువాత తాము కూడ పేద విద్యార్థులకు ప్రోత్సహించేందుకు కృషి చేయాలని, అదే విదంగా ఇచ్చిన వస్తువులు జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రేమ్ కుమార్, రవి కుమార్, ప్రభాకర్, మోహన్‌కుమార్, దామోదర్, రాజారావు, వేద నాయకి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## పూడూర్ గ్రామ 3వ వార్డులో అభివృద్ధి పనులు చేపట్టాలి

**-వార్డు సభ్యురాలు తులసి రేణుక**

**మేడ్చల్, అక్టోబర్ 13. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలం పూడూర్ గ్రామ ఎస్సీ కాలనీలోని 3వ వార్డులో తీర్మాణాలు చేసిన పనులను చేపట్టకపోవడం ఎంతవరకు సమంజసమని ఆ వార్డు సభ్యురాలు తులసి రేణుక శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె తమ వార్డులకు సంభందించిన ప్రజల సంతకాలు సేకరించి అధికారులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. తమ వార్డులో వివిద అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని గతంలో పలుమార్లు గ్రామ పంచాయతీలో తీర్మాణాలు కూడ చేశామని అందులో మురికి కాలువల ఏర్పాటు, కమ్యూనిటి హాలులోసంపు, మూత్రశాలతో పాటు పార్కు ఏర్పాటు చేయాలని కోరామన్నారు. కాని ఇంత వరకు ఏపని కూడ చేయకపోవడం శోచనీయమని అన్నారు. తీర్మాణాలు చేసిన పనులు చేపట్టకపోగా, తానే అభివృద్ధి పనులు చేయించడం లేదని కొంతమంది అనడం శోచనీయమన్నారు. అధికారులు, నాయకులు స్పందించి తీర్మానాలు చేసిన పనులు చేయించాలని కోరారు.

## కాసాని జ్ఞానేశ్వర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**చౌడపూర్ అక్టోబర్13, ప్రభాతవార్త :**
ముదిరాజులను బిసి–డి నుంచి బిసి–ఎలోకి మర్చాలని సుప్రింకోర్టులో పిటిషన్ వేసిన కాసాని జ్ఞానేశ్వర్ చిత్రపటానికి ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజులకు న్యాయం చేయాలని, విద్యా, ఉద్యోగ రంగంలో రిజర్వేషన్ల పెంపుకై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సందర్భంగా, సుప్రీంకోర్టు ద్వారా సానూకూల స్పందన రావడంతో ముదిరాజులకు కాసాని చేస్తున్న సేవలను కొనియాడారు. ముదిరాజుల యొక్క ఆర్థిక స్థితి గతులపై సర్వే చేపట్టి, నివేదిక ఇవ్వమని తెలంగాణ బిసి కమిషన్‌ను ఆదేశించిన సుప్రీంకోర్టుకు, త్వరగా ముదిరాజులను బిసి–డి నుంచి బిసి–ఎలకు మార్చేలా బిసి కమిషన్ అధ్యయనం చేసి ముదిరాజులకు న్యాయం చేయాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు పాల యాదగిరి, చౌడాపూర్ అధ్యక్షుడు కావలి రాజు, ఉపాధ్యక్షుడు బొర్ర రమేష్, విఠలాపూర్ అధ్యక్షుడు సురేష్, మందిపాల్ అధ్యక్షుడు, శీను, నాయకులు మాసయ్య, రాజశేఖర్, యాదయ్య, గోపాల్, పెద్ద ఎత్తున ముదిరాజ్ యువకులు పాల్గొన్నారు.



జ్ఞానేశ్వర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తునన ముదిరాజ్ నాయకులు

# ఆదిపత్య పోరు పక్కన పెట్టి కలిసి జోడోయాత్రను విజయవంతం చేద్దాం

**- షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్**
**- ఈనెల 29న భారత్‌జోడో యాత్ర షాద్‌నగర్‌కు రాక**
**- షాద్‌నగర్‌లోనే నైట్‌హల్ట్ చేయనున్న రాహుల్‌గాంధీ**
**- మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్.

**షాద్‌నగర్, అక్టోంబర్ 14, (ప్రభాతవార్త) :**
ఏ పార్టీలో అయిన వర్గాపోరు, అధిపత్య పోరు ఉండటం సహాజమని, అదేవిధంగా తమ పార్టీలో ఉన్న ఆధిపత్య పోరును సహితం నాయకులు పక్కన పెట్టి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త విజయవంతం చేయడానికి ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. గురువారం మునుగోడు ఎన్నికల ప్రచారానికి తరలివెళుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ తన స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర ఈనెల 23న తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశిస్తుందని, మహబూబ్‌నగర్, జడ్చర్ల మీదుగా 29న షాద్‌నగర్‌కు చేరుకుంటుందని ఆయన మీడియాకు తెలిపారు. షాద్‌నగర్‌కు చేరుకునే సందర్భంగా ఫరూఖ్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆశన్నగౌడ్ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీకి పెద్ద స్వాగతం పలుకడానికి సర్వం సిద్ధం చేశామన్నారు. అనంతరం రాహుల్ గాంధీ ఆ రోజు రాత్రికి ఇక్కడే నిద్రచేస్తారని తెలిపారు. అనంతరం ఉదయం ప్రారంభమయ్యే పాదయాత్రకు పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ వెంట షాద్‌నగర్ నాయకులు, కార్యకర్తలు పాదయాత్ర చేస్తారన్నారు. అదేవిధంగా రాహుల్‌గాంధీ వివిధ వర్గాల వారితో ప్రత్యేకంగా 10 అంశాలపై చర్చించనునట్లు వీర్లపల్లి శంకర్ తెలిపారు. నియోజకవర్గంలో జరిగే ఈ పాదయాత్రను దిగ్విజయం చేయడానికి ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రలో ప్రతి ఒక్కరి సమస్యలను తెలుసుకోవడానికే అని అన్ని వర్గాల వారు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా కార్మిక సంఘాలు, రైతు విభాగాలు, మహిళ విభాగం, ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్ తదితర కాంగ్రెస్ అనుబంధ సంఘాలన్ని ఈ పాదయాత్రలో పాల్గొనాలని ఆయన కోరారు. దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందులు తొలగించడానికే రాహుల్ గాంధీ ప్రజల పక్షాన ఈ పాదయాత్ర ప్రారంభించారని అన్నారు. బీజేపీ పార్టీ మత పిచ్చితో, బీఆర్ఎస్ పార్టీ ప్రాంతీయ పిచ్చితో పాలనలు చేస్తున్నాయ ఆయన విమర్శించారు. అన్ని వర్గాలను కలుపుకుపోయే పార్టీ ఒక్క కాంగ్రెస్ పార్టీయే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, పీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, మండల అధ్యక్షుడు ఆశన్నగౌడ్, కృష్ణారెడ్డి, హరినాథ్‌రెడ్డి, చలివేంద్రంపల్లి రాజు, జంగ నర్సింహా యాదవ్, ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, శ్రీశైలం, అంజిరెడ్డి, ఆంజనేయులు, తిరుపతిరెడ్డి, పర్వతాపూర్ ఎంపీటీసీ మంజుల మల్లేష్, తుమ్మలపల్లి ఎంపీటీసీ రజిత, బీసీ సెల్ జాకారం శేఖర్, నల్లమోని శ్రీధర్, రఘునాయక్, గోపాల్ ముదిరాజ్, సుదర్శన్, సీతారాం, బుడ్డ నర్సింహా, రామస్వామి, కొందుర్గు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నరేందర్, పద్మారం సర్పంచి నర్సింలు, బుచ్చన్న, సాంబయ్య, బుగ్గ శ్రావణ్, మంకాల శ్రీశైలం, శివ, సుధాకర్, నరసింహా, వీర్లపల్లి సర్పంచి నరసింహా, సుధాకర్, ఆంజనేయులు, మండల అధ్యక్షుడు లక్ష్మీ నరసింహారెడ్డి, కొందుర్గు మండల మహిళా అధ్యక్షురాలు గూడెపు వజ్రమ్మ, చౌదరిగూడ మండల మహిళా అధ్యక్షురాలు రజిత, కేశంపేట మండల మహిళా అధ్యక్షురాలు అనసూయ, నందిగామ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొమ్ము బాలామణి, ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షురాలు అరుణ, పట్టణ మహిళా అద్యక్షురాలు నాగమణి, వెంకటేష్, లింగారెడ్డిగూడ ఆశోక్, కోస్గి బాలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శరీర దారుఢ్యానికి సంపూర్ణ ఆరోగ్యానికి దోహదం చేస్తాయి



విద్యార్థినులకు కరచాలనం చేస్తున్న రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ వకుళాభరణం క్రిష్ణమోహన్ రావు

**కీసర, అక్టోబర్13, ప్రభాతవార్త:**
చదువుతో పాటుగా క్రీడల్లో ప్రావీణ్యం సాధించి, జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా అనేక ప్రయోజనాలను పొందవచ్చని రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం క్రిష్ణమోహన్ రావు అన్నారు. గురువారం కీసరలోని "మహాత్మా జ్యోతి బాపులే" పాఠశాలల ప్రాంగణంలో హైద్రాబాద్ జిల్లా స్థాయి క్రీడోత్సవాలను రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ వకుళాభరణం క్రిష్ణమోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా జ్యోతిని వెలిగించి 3 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా వచ్చి వివిద పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థినులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించి అందించిన గౌరవ వందనంను డాక్టర్ వకుళాభరణం స్వీకరించారు. నేటి నుండి 15వ తేదీ వరకు మూడు రోజుల పాటు కొనసాగనున్నాయి. ఈ క్రీడోత్సవాల్లో 15 రెసిడెన్షియల్ పాఠశాలలు, ,7 రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థినులు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా కోకో, కబడ్డీ, వాలీబాల్, చెస్, టెన్నికాయిట్, అథ్లెటిక్స్ తదితర క్రీడాంశాలలో పోటీలు జరుగుతాయి. సమన్వయ కర్త ప్రధానాచార్యులు మంగా రాములు వ్యవహరించగా ప్రత్యేక అతిధిగా జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి ఠాగూర్ జాన్సీరాణి పాల్గొంటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి విద్యార్థిని, విద్యార్థులు క్రీడలలో మక్కువ పెంచుకుని, ప్రావీణ్యం సాధించడం ద్వారా సమాజంలో గొప్ప గౌరవం పొందవచ్చున్నారు. క్రీడలు ఏకాగ్రత మనో ఉల్లాసం పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. చదువుతో పాటుగా క్రీడలలలో కూడా అద్బుత విజయాలు సాధిస్తూ మహాత్మాజ్యోతి బాపులే పాఠశాలల విద్యార్థిని. విద్యార్థులు గొప్ప ప్రతిభను కనబరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అక్కడ చదువుకుంటున్న బాల, బాలికలు గొప్పగఆ ఎదుగుతూ రాష్ట్రంతో పాటుగా, దేశానికి గొప్ప గౌరవాన్ని సాధించి పెడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. వాతావరణంలో కలుషితం, రోగాల నివారణకు, మందులతో విషతుల్యం అవుతున్న మానవ సమాజాన్ని రక్షించడంలో ర్కఈడలు ఎంతగానో ఉపయోగపడుతాయని ఆయన అన్నారు. చదువుతన్న రోజుల నుండే క్రమశిక్షణతో యోడా, వ్యాయామం, క్రీడలు జిజ్ఞాసకు అనుగుణంగా వివిద కళల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. నిపుణిత సాధించాలన్నారు. అలా జీవితాలను ఆరోగ్యవంతంగా, సుఖవంతంగా తీర్చి దిద్దుకోవాలని సూచించారు. చార్మినార్ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన విద్యార్థిని మౌనిక రైఫిల్ షూటింగ్‌లో జాతీయ స్థాయిలో ఎంనిక కావడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చశారు. ఈ సందర్భంగా మౌనికను సన్మానించారు. అనంతరం అతిధులకు శాలుశా, జ్ఞాపికలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జగన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసీని నెంబర్‌వన్ సంస్థగా చేసింది ఏజెంట్లే

**-సంస్థ నుంచి ఏజెంట్లను దూరం చేసే కుట్ర మానుకోవాలి**
**-పాలసీదారులపై విధించిన జిఎస్‌టిని రద్దు చేయాలి**
**-ఆల్ ఇండియా ఎల్ఐసి జేఏసి చైర్మెన్ బి.ఎన్ చారీ**



తాండూర్ ఎస్ఓ ముందు ధర్నా చేస్తున్న బి.ఎన్ చారీ తదితరులు

**పెద్దేముల్, అక్టోబరు 13, ప్రభాతవార్త:**
ఎల్ఐసీని నెంబర్‌వన్ సంస్థగా చేసింది ఏజెంట్లేనని, అటువంటి ఏజెంట్లను సంస్థ నుంచి యాజమాన్యం దూరం చేసే కుట్ర పన్నుతుందని ఆల్ ఇండియా ఎల్ఐసీ జేఏసి చైర్మెన్ బి.ఎన్ చారీ ఆందోళన వ్యక్తంచేశారు. తాండూరు ఎల్ఐసీ శాటిలైట్ కార్యాలయం ఆవరణలో లియాఫీ అధ్యక్షులు వడ్ల శ్రీనివాస్ అధ్వర్యంలో కొనసాగిస్తున్న ధర్నాకు బిఎన్ చారీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బి.ఎన్ చారీ మాట్లాడుతూ పోస్టల్ విధానాన్ని రద్దు చేసి ఎల్ఐసీ బాండ్లను పాలసీదారులకు నేరుగా అందజేసే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. పాలసీదారులపై విధించిన జిఎస్‌టిని రద్దు చేసి, వారికి బోనస్‌ను పెంచే విధంగా చూడాలని అన్నారు. తాము చేస్తున్న ధర్నా ఎవరికి ఇబ్బందులు కలుగకుండా గాంధేయ వాదంగా చేస్తున్న యాజమాన్యం ఇంతవరకు చర్చలకు పిలవకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సంస్థకు ఏజెంట్లే పిల్లర్లని అటువంటి వారి సమస్యలు పరిష్కరించకుంటే సంస్థ నిలబడబోదని జోస్యం చెప్పారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఏజెంట్ల కమీషన్ పెంచాలని డిమాండ్ చేశారు. లియాఫీ ఉన్నంత వరకు హక్కుల కోసం పోరాడుతామని, హక్కులు సాధించే వరకు విశ్రమించబోమని హెచ్చరించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేవరకు ఓపిక ఉన్నంత వరకు కాదు ఊపిరి ఉన్నంత వరకు అలుపెరుగని పోరాటం కొనసాగిస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ట్రేసరర్ శీనయ్య, జోనల్ వైస్ ప్రెసిడెంట్ క్రిష్ణారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరి సీతా, కన్వీనర్ వెంకట్‌రెడ్డి, లియాఫీ మాజీ అధ్యక్షుడు బసవలింగం, ఆర్గనైజింగ్ సెక్రటరి నర్సింహారెడ్డి, ఈసి మెంబర్ కె.వెంకట్‌రెడ్డి, లియాఫీ తాండూరు ఎస్ఓ ప్రధానకార్యదర్శి జే.నర్సిములు, ట్రేసరర్ గురురాజ్ పాటిల్, కన్వీనర్ వెంకటరత్నం, మాజీ అధ్యక్షులు బి, బిచ్చప్ప, సీనియర్ ఏజెంట్లు వీరేశం, కె.అంజయ్య, బి.మోహన్‌రెడ్డి, పి.శంకర్‌రెడ్డి, గణపతి రావు, యం.శ్రీనివాస్, సంపత్‌కుమార్, నాగమ్మ నర్సిములు, గోవర్ధన్‌రెడ్డి, ప్రసాద్‌గౌడ్, ఆర్.నర్సిములు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో గ్రంథాలయాలను ఏర్పాటుకు కృషి చేస్తా

**-చేవెళ్ల మండల పరిషత్ అధ్యక్షురాలు మల్గారి విజయలక్ష్మి**



చేవెళ్ల ఎంపిడిఓ కార్యాలయం ముందు నూతనంగా నిర్మించనున్న గ్రంథాలయ నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తున్న ఎంపిపి మల్గారి విజయలక్ష్మి

**చేవెళ్ల, అక్టోంబరు 13, ప్రభాతవార్త**
చేవెళ్ళ మండలంలోని ప్రతి గ్రామంలో గ్రంథాలయాలను ఏర్పాటుకు కృషి చేస్తామని చేవెళ్ళ మండల పరిషత్ అధ్యక్షురాలు మల్గారి విజయలక్ష్మి అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయం ముందు ఖాళీ స్థలంలో నూతనంగా నిర్మించనున్న గ్రంథాలయంకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చేవెళ్ళ మండల పరిషత్ అధ్యక్షురాలు మల్గారి విజయలక్ష్మి మాట్లాడుతూ విద్య కేంద్రాలుగా గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. గ్రంథాలయాలల్లో పుస్తకాలు ప్రజలకు ఉపయోగపడే వాటిని అందుబాటులో ఉంచుతామన్నారు. గతంలో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు గ్రంథాలయాల్లోని పుస్తకాలను చదివి ఎంతో తెలివి తెటలు సంపాదించకున్నావారు చాలా మంది ఉన్నారన్నారు. గ్రంథాయాలు అంతరించిపోకుండా ఉండేందుకు ప్రతి గ్రామంలో ఓ గ్రంథాలయంను నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజ్‌కుమార్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నర్సింలు, డైరెక్టర్ వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రబాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ గ్రామ అధ్యక్షుడిని పరామర్శించిన మండల నాయకులు



వెంకట్ రాములును పరామర్శిస్తున్న నాయకులు.

**బొంరాస్‌పేట్, అక్టోబర్13, ప్రభాతవార్త :** దుద్యాల్ మండలం లగచర్ల గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు వెంకట్‌రాములు రోడ్డుప్రమాదంలో గాయపడిన విషయం తెలుకున్న బొంరాస్‌పేట్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తిరుపతయ్య, కమిటీ సభ్యులు గురువారం నాడు అయన ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా అయన త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో దోమ అంజిలయ్య, కోస్గి హన్మంతు, పి నర్సిములు, కొండేవోని సత్యం, తురుము రమేష్, రాములు తదితరులు ఉన్నారు.

## వరిలో గింజ నల్లమచ్చ తెగులు నివారణకు చర్యలు తీసుకోవాలి



పంటలను పరిశీలిస్తున్న ఎఓ పద్మావతి.

**బొంరాస్‌పేట్, అక్టోబర్13, ప్రభాతవార్త :**
బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో వ్యవసాయ అధికారి పద్మావతి గురువారం నాడు వరి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణ పరిస్థితులవలన భారీ వర్షాలు కురుస్తున్నందున వరి పంటలను సాగుచేసిన రైతులు వరిలో గింజ నల్లమచ్చ తెగులును గమనించి తెగులు రాకుండా నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నివారణ కోసం ట్రైఫ్లాక్సి స్ట్రోబిన్7 25%+టేబుకొనజోల్ 50%(75డబ్లుజి)160 గ్రాములు ఎకరాన్నరకి స్ప్రేచేయాలి లేదా ప్రొపికోనల్‌జోల్ 200మి,లీ ఎకరాన్నరకి, ఎ కాక్సిస్ట్రోబిన్7%+ ప్రొపికోనజోల్ 12%ఎస్‌సి 400మి,లీ పిచికారి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఈవో స్వాతి, సర్పంచ్, ఉపసర్పంచ్ రైతులు పాల్గొన్నారు.

## దల్తాబాద్‌లో పోలీసుల నాకా బందీ...

**దౌల్తాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక సబ్‌స్టేషన్ దగ్గర గురువారంరోజు కొడంగల్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ శంకర్ ఆదేశాల మేరకు పోలీసులు నాకాబంది నిర్వహించారు. ఈ సంధర్భంగా రోడ్లపై వచ్చి పోయే ప్రతి వాహానాలను తనిఖీ చేసి సరైన పత్రాలు లేని వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెల్లినట్లు దల్తాబాద్ ఏఎస్సై ముత్త రాజు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ ఆంక్షలు తప్పక పాటించాలని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ దేవదాస్, కానిస్టేబుల్లు చంద్రశేఖర్, రామ్‌చందర్, శ్రీశైలం, పాండు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో యువ కానిస్టేబుల్ శేఖర్ ఆకస్మిక మృతి

**యాచారం, అక్టోబర్13, ప్రభాతవార్త :** అనారోగ్యంతో యువ కానిస్టేబుల్ మృతిచెందిన సంఘటన యాచారం మండల పరిదిలోని మొగుళ్ళవంపు గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నారిమల్ల శేఖర్ కానిస్టేబుల్‌గా రాచకోండ కమిషనరేట్ పరిదిలోని హైదరబాదు ఉప్పల్ పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. అతితక్కువ రోజుల్లో అస్వస్తకు గురై హైదరబాదులోని కామినేని అసుపత్రిలో చికిత్స కోసం అసుపత్రిలో చేరారు. మూడు రోజుల క్రితం శస్త్ర చికిత్స కూడ జరిగినట్లు తెలిపారు. ఎంత ప్రయత్నించిన ఫలితం లెకుండా పోయిందని బందు మిత్రులు పెర్కొన్నారు. గతంలో సురూర్‌నగర్, కందుకురు, పోలిసుస్టేషన్‌లో పనిచేసారు. సాదారణ కుటుంబం నుండి ప్రభుత్వ ఉద్యోం సంపాదించి విధి నిర్వహానలో ఉత్తమడుగా గుర్తింపు పోందాడు. అయనకు భార్య ముగురు కుమార్తెలు ఉన్నారులు. శేఖర్ మృతితో యాచారం మండలంలో ఆయన స్వగ్రామంలో విషాదయ చాయలు నేలకోన్నాయి.

## మునుగోడులో బిజెపి అభ్యర్థి గెలుపు ఖాయం

**- బిజెపి షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి**



ఉప ఎన్నికల్లో రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, తదితరులు

**షాద్‌నగర్, అక్టోంబర్ 13, (ప్రభాతవార్త) :** మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి గెలుపు ఖాయమని షాద్‌నగర్ బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మునుగోడు ఉప ఎన్నికల ప్రచార కార్యక్రమానికి షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు తరలి తెలివెళ్లారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి రాజగోపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఉప ఎన్నికల ప్రచారా కార్యక్రమానికి తరలి వెళ్లిన వారిలో షాద్‌నగర్ బీజేపీ నాయకులు ఎంకనోళ్ల వెంకటేష్, బోయ కుర్మయ్య, మైలారం రాఘవులుగౌడ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## లింగన్న పల్లి విద్యార్థుల కొరకు బస్సు సౌకర్యం



**చౌడపూర్ అక్టోబర్13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగన్నపల్లి, కొత్తపల్లి గ్రామానికి చెందిన విద్యార్థుల సౌకర్యార్థం ఆ గ్రామాల నుండి మహబూబ్ నగర్ వరకు నూతనంగా బస్సును ప్రారంభించారు. విద్యార్థుల కొరకు కొత్తపల్లి టిఆర్ఎస్ నాయకులు వీరారెడ్డి ప్రత్యేక చొరవతో ,ఆర్టిసి అధికారులతో సంప్రదించి గ్రామాలకు బస్సు రవాణా సౌకర్యాన్ని గురువారం నుండి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు బస్ పాసులు అందజేశారు. ఆర్టిసి అధికారులకు విద్యార్థులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టిసి అసిస్టెంట్ మేనేజర్ రాంజీ, లింగంపల్లి సర్పంచ్ నరసమ్మ, నాయకుడు యాదగిరి, కార్మిక సంఘం సెక్రటరీ సాయిరెడ్డి, అసిస్టెంట్ సెక్రటరీ చంద్రశేఖర గౌడ్, విద్యార్థులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## వీఆర్ఏల తాత్కాలిక సమ్మె విరమణ



**మొయినాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**
గత 80 రోజులుగా వీఆర్ఏలు చేస్తున్న నిరవదిక దీక్షను గురువారం తాత్కాలికంగా విరమిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విఆర్ఏల జేఏసి పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ని, సీఎస్ సోమేష్ కుమార్ జేఏసీతో చర్చించి నవంబర్ 7న పేస్కేల్ జీవో అమలు చేస్తామని హామి ఇవ్వడంతో గురువారం జేఏసి పిలుపు మేరకు మొయినాబాద్ మండల వీఆర్ఏలు తాత్కాలికంగా సమ్మెను విరమిస్తున్నామని నయాబ్ తహశిల్దార్ వినేయ్‌సాగర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేస్తు తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్ఏల నిరవధిక దీక్ష సమ్మెకు వివిధ రకాలుగా సపోర్ట్ చేసి 80 రోజులు సమ్మెకోనసాగేందుకు సహకరించిన వివిధ పార్టీలకు, నాయకులకు, పత్రికలకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో వీఆర్ఏల మండల అద్యక్షుడు యాదయ్య, అర్జున్, మహేందర్, వివిధ గ్రామాల వీఆర్ఏలు పాల్గోన్నారు,

## స్థలానికి కందకం తీస్తే ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎస్ఐకి ఫిర్యాదు

**-ముగ్గురు ప్లాట్లయాజమానులపై చర్యలు తీసుకోవాలి: రమేశ్**

**ఘట్‌కేసర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లో తమ ప్లాటుకు హద్దులు వేసుకొని కందకం తవ్వగా ముగ్గురు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతున్నారని మియపురం రమేశ్ ఘట్‌కేసర్ ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని సర్వేనంబర్ 256లో హెచ్ఎండిఏ వెంచర్‌లో తన భార్య కనకమహాలక్ష్మిదేవికి 274 నంబర్ ప్లాటులో 383 గజాల స్థలం ఉందని తెలిపారు. ఈనెల 11వ తేదీన సర్వేయర్ పూర్ణచందర్‌తో తమ ప్లాటుకు సంబంధించి హద్దురాళ్లు ఏర్పాటు చేసుకొని చుట్టూ కందకం తవ్వించామని సర్వేనంబర్ 191 వెంచర్‌లో 30, 31, 32 నంబర్లు కల్గిన ప్లాట్ల యాజమానులు మహేశ్, వెంకట్, శివాజీలు వచ్చి ఇబ్బందులకు గురి చేశారని పేర్కొన్నారు. మీ ప్లాటు స్థలం హద్దులు తమ వెంచర్ రోడ్డులోకి వస్తుందంటూ బెదిరింపులకు పాల్పడుతూ తమ పనులకు ఆటంకం కల్గించారని తెలిపారు. ఘట్‌కేసర్‌లో ఎన్ఎఫ్‌సీ–ఈసీహెచ్‌బిఎస్ 1984 సంవత్సరంలో సర్వేనంబర్లు 180, 237, 246, 247, 251 నుంచి 259లలో 151-29 ఎకరాల భూమి కొనుగోలు చేసి హెచ్ఎండిఏ ఆమోదంతో లేఔట్ చేసిందని రమేశ్ తెలిపారు. ఎన్ఎఫ్‌సీ–ఈసీహెచ్‌బిఎస్ నుంచి గోపాలకృష్ణణ్ 1990 ఆగష్టు 10న సేల్‌డీడ్ నంబర్ 8901/90 ద్వారా 274 ప్లాటును కొనుగోలు చేశారని తెలిపారు. ఆయన కూతురు కనకమహాలక్ష్మిదేవికి 2001 మార్చి 5న గిఫ్ట్‌డీడ్ నంబర్ 1044/2001 రిజిస్ట్రేషన్ చేశారని తమకు చట్టప్రకారం అన్ని దస్తావేజులు ఉండగా హద్దులు వేసి కందకం తీస్తే రోడ్డులోకి జరిగారని ముగ్గురు వ్యక్తులు వేధింపులకు గురి చేస్తున్నారని తమ స్థలంలో అనవసరంగా జోక్యం చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని రమేశ్ ఫిర్యాదులో పేర్కొన్నారు.